THE ANDHRA PATRIKA, MADRAS.



ఆరవ ముద్రణము
వెల రు. 4-0-0
పోస్టేజి రు. 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రిక
శ్రీ ఖరనామ సంవత్సర
పంచాంగం
శ్రీ పిడపర్తి కృష్ణమూర్తిశాస్త్రి సిద్ధాంతిగారిచేనుణింపబడినది.
ఈ సంవత్సరం పంచాంగంలో చాంద్రమాన, దృక్సిద్ధాంతాలప్రకారం గుణింపబడిన రెండువర్షముల తిథి, నక్షత్రాదులు ప్రత్యేకముగాచూపబడినవి.
* కొత్త పంచాంగాలు సిద్ధముగానున్నవి *
100 పుటలు. ప్రతి 1-కి 0-4-0. 100-కి 16-0-0. 1000-కి 150-0-0.
రైలుఖర్చులు ప్రత్యేకం. 1000 కాపీలు ఒకేదపా కొనువారి పేరునామ ముఖపత్రమున ముద్రింపబడును. వివరములకు వ్రాయండి.
మేనేజరు - ఆంధ్రపత్రిక, మద్రాసు 1.

Regd. No. M. 1118

సంపుటం 37. సంచిక నెం. 342 వికృతి సం॥ ఫాల్గున శు॥ పూర్ణిమ శుక్రవారం 23-3-1951

విడిపత్రిక వెల 1 అణా.

300271

కాశ్మీర్ సమస్యపై పత్తిడిచేసి ఇండియాను లొంగదీయవలెనట

బ్రిటిష్ ప్రతినిధివాదన

సంస్థాన ప్రజాపరిషత్తు స్థాపనవల్ల మండలి కృషి వృథా కాగలదట: 29-వ తేదీకి సమావేశం వాయిదా

లేక్‌సక్సెస్, మార్చి 22: "కాశ్మీర్ సమస్య తేలిపోవాలంటే సమితి దానిని పరిష్కరిస్తూ తీర్పుచెప్పటమన్నది ఒక్కటేమార్గం. అది కాలక్రమేణా పరిష్కారమయే సమస్యకాదు. ఈ విషయాన్ని తాను గట్టిగా నమ్ముతున్నట్లు భద్రతామండలి స్పష్టపరిస్తే, భారతప్రభుత్వ ప్రతినిధి లోగడ చెప్పిన అభ్యంతరాలను భారతప్రభుత్వం ఉపసంహరించుకోగలదని మనం ఆశించకతప్పదు," అని బ్రిటిష్ ప్రతినిధి సర్ గ్లాడ్విన్‌జెబ్ నిన్న భద్రతామండలి సమావేశంలో ఉద్ఘాటించారు.

బ్రిటన్, అమెరికాలు కలిసి ప్రతిపాదించిన కొత్తతీర్మానంమీద మాట్లాడుతూ ఈయన పై వాక్యాలను చేశారు. కాశ్మీర్ ప్రభుత్వం రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటుచేస్తే, భద్రతామండలి చేసినదల్లా వ్యర్థమవుతుందనీ, అందువల్ల అది జరక్కుండా చూడాలనీ ఆయన భారత ప్రతినిధికి సూచించారు. అనంతరం అమెరికన్ ప్రతినిధికూడా మాట్లాడిన తరవాత చర్చ 29 వ తేదీకి వాయిదా పడ్డది.

నేటి సమావేశంలో భారత ముఖ్యప్రతినిధి సర్ కేశింగరావ్ లేరు ప్రత్యామ్నాయ ప్రతినిధి [illegible] దయాల్ హాజరయినారు.

[illegible] నమర్దిస్తూ బ్రిటిషు ప్రతినిధి బలమైనవిధంగా ప్రసంగించారు. "కాశ్మీర్ [illegible] సమితి [illegible] జరిపే జన [illegible] కార్యంద్వారా [illegible] సమితి చేసిన తీర్మానాలలోచెప్పినట్లే జనాభిప్రాయాన్ని నిర్వహించాలనీ ఇండియా, పాకిస్థానుల ప్రతినిధులు ఉభయులూ అంగీకరించినట్లు వారి ప్రసంగాలు స్పష్టపరిచినవి. వారి ప్రసంగాలవల్ల వారు ఏలక్ష్యాలను పట్టుకున్నదీ, వాటికి ఏవి ఆటంకాలుగా ఉన్నదీ వారు భావిస్తున్నదీ తెలుస్తున్నది. వారు ఆలోచనలను వారి లక్ష్యంమీదనే కేంద్రీకరించేట్లు చేసి, ఆటంకాలను ఉపేక్షించేట్లు చేయటానికి మనం శక్తికొలదీ ప్రయత్నించాలి.

వివాదాంశాలను పరిష్కరించే నిమిత్తం తీర్పుచెప్పే నిమిత్తం పరిష్కర్తను ఏవిధంగా నియమించటానికయినా ఇండియా అంగీకరించటంలేదనీ, పాకిస్థాను మటుకు దానికి పూర్తిగా అంగీకరిస్తున్నదనీ, వారితో జరిపిన సంప్రదింపులద్వారా విశదమయినది. అసలు సమస్య పొరాంశం ఇదే. మా కొత్త తీర్మానంలో పరిష్కర్త నియామకాన్ని మేము ప్రతిపాదించినది ఇందువల్లనే.

భారతప్రతినిధి ఈఅంశంమీద ప్రతిపాదించిన వాదం అంతటినీ మేము జాగ్రత్తగా పరిశీలించాము. ఉభయపక్షాలచేతనూ ఆమోదించబడ్డ ఒప్పందాలకు సంబంధించిన వివాదాంశాలకు పరిష్కర్త అర్థాన్ని నిర్ణయిస్తే, దానివల్ల ఇండియా హక్కులకూ, బాధ్యతలకూ భంగం కలుగుతుందా అన్న విషయాన్ని కూడా పరిశీలించాము.

మేము ప్రతిపాదించిన పద్ధతిలో పరిష్కర్తృత్వం ఏర్పాటయితే, దానివల్ల భారత ప్రభుత్వ హక్కులకూ, బాధ్యతలకూ ఎట్లా భంగంకలుగుతుందో మాకు అర్థంకావటంలేదు. రెండు ప్రభుత్వాలకు ఒప్పందంఉన్న ఇటువంటి విషయంలో, అన్వయాలమీద, అర్థాల మీదా భేదాభిప్రాయం వచ్చినప్పుడు పరిష్కర్తృత్వానికి అంగీకరించటమన్నది ఒక్కటే సరయినమార్గం. ఉభయపక్షాల అభ్యంతరాలనూ సమగ్రంగా, న్యాయంగా నిర్ణయించటం జరుగుతుందని పరిష్కర్తలు ఉభయపక్షాలకూ హామీఇస్తారు. ఇండియా, పాకిస్థాన్‌లు తప్పని సరిగా తీసుకోవలసిన చర్య పరిష్కర్తృత్వానికి అంగీకరించటమే కనుక ఆ ప్రతిపాదనకు మండలి సభ్యులంతా అంగీకరిస్తారని భావిస్తున్నాను.

క్రొత్తతీర్మానంలో సవరణలు

ఈ కొత్త తీర్మానంలో కొన్ని ముఖ్య సవరణలు చేయబడ్డవి. మధ్యవర్తి డిక్సన్ చేసిన సైన్యోద్వాసన ప్రతిపాదన విషయమై ప్రస్తావన వదిలివేయబడ్డది. విదేశీయ సేనలను నిలిపిఉంచాలన్న ప్రతిపాదనకూడా వదులుకోబడ్డది. అయితే బ్రిటిష్ ప్రభుత్వం మటుకు ఇది చాలమంచి ప్రతిపాదనేనని, ముందు ముందు అవాంతరాలువస్తే ఆలోచించతగ్గ విషయమేననీ భావిస్తున్నది.

కాశ్మీర్ ప్రభుత్వం రాజ్యాంగ పరిషత్తును నెలకొల్పితే, దానివల్ల మండలిచేసిన కృషి అంతా వ్యర్థమవుతుంది కనుక అటువంటిది జరక్కుండా నిరోధిస్తామని భారతప్రతినిధి హామీఇవ్వాలి.

భారత ప్రతినిధి ప్రసంగాలను బట్టి కాశ్మీ

(3 వ పేజి చూడుడు)

రు 10,700 ల ఇన్సూర్ కవర్ల అపహరణ

—(o)—

రాజమండ్రి పోస్టాఫీసులో సంఘటన

రాజమండ్రి, మార్చి 21: ఇచ్చటి [illegible] ఏడు వేందేలన్న సాయంత్రం పదివేల ఇన్సూరు కవర్లు అప్పగించారు. [illegible] యల్ ఇన్సూరు కవర్లు అప్పగించబడినవి. ఈ విషయమై పోలీసు [illegible] జరుగుచున్నది. (సం॥ వి.)

అక్షాంశ రేఖకు దక్షిణానవున్న ముఖ్య కేంద్రం చుంఛాన్ పతనం

తిరోగమిస్తున్న కమ్యూనిస్టు సేనలపై సమితి విమాన బలాల విజృంభణ

టోక్యో, మార్చి 22: కొరియా మధ్యరంగంలో 38 వ అక్షాంశరేఖకు 10 మైళ్లు దక్షిణంగా ఉన్న కీలకకేంద్రం చుంఛాన్‌ను అమెరికన్లు నిన్న పోరాటమేమీ లేకుండా ఆక్రమించుకున్నారు. అక్కడనుంచి ఉత్తరానికి తప్పించుకునిపోతున్న కమ్యూనిస్టులకు పారిపోయే సీలులేకుండాచేసి వలలో బిగించడానికి సమితి సేనలు ప్రయత్నించవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

అమెరికను జెట్ విమానాలు నేడు చుంఛాన్‌కి ఉత్తరంగా హంగన్‌వెళ్ళే రోడ్డుమీద, వంతెనలమీద బాంబులు వేసినవి. ఈలోపల అమెరికన్ 8 వ సైన్యం చుంఛాన్ దాటి ఉత్తరంగా కదిలి వెడుతున్నది.

సేవూల్‌కి ఈశాన్యంగా 20 మైళ్లదూరాన ఉన్న ఒక స్థావరం మొదలుకుని 38 వ అక్షాంశరేఖవరకూ కమ్యూనిస్టులు కొత్తస్థావరాలను నెలకొల్పి నిలబడ్డట్లు వార్త వచ్చినది. సేవూల్‌కి ఆగ్నేయంగా, అమెరికన్ సేనలు తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొంటున్నవి. కొండ శిఖరాలను ఆక్రమించుకొని ఉన్న కమ్యూనిస్టులు అమెరికన్‌లను తూర్పుగా హాంగ్యేవైపు పోకుండా అటకాయిస్తున్నారు.

నగరానికి ఉత్తరానా, జాయ్యాన్ సరస్సుకు స్వల్పంగా ఉత్తర కొరియాను జలాలు నిలిచి మిత్రసేనలను అడ్డగిస్తుండగా పెద్దకమ్యూనిస్టు బలాలు దక్షిణానికి వచ్చి, చుంగ్‌ప్యాంగ్ జలాశయానికి వాయవ్యంగా ఉన్న కొండ [illegible]

కమ్యూనిస్టుబలాలు సేవూల్‌కి 12 మైళ్లు ఉత్తరంగా ఉన్న డీజాంగ్‌బా దగ్గర సన్నాహం చేయబడుతున్నట్లు తెలుస్తున్నది. ఈ ప్రాంతంలో చాలా కమ్యూనిస్టు శకటాలు కనిపించకుండా మరుగు పరచబడి, 38 వ అక్షాంశ రేఖను దాటివస్తున్నట్లు కూడా వార్తవచ్చింది. హాంగ్యేదగ్గర గట్టిగా ప్రతిఘటిస్తున్న కమ్యూనిస్టులమీద మిత్రవిమానాలు దాడిచేసినవి.

అమెరికన్ టాంకుల గస్తీదళం ఒకటి చుంఛాన్‌కి ఉత్తరంగా ఉన్న పోయాంగ్ నదిని దాటి, 38 వ అక్షాంశరేఖకు 4 మైళ్ల దగ్గరలోకి వెళ్ళినది.

బ్రిటిష్ కార్మికుల స్థితి

సోవియట్ మహిళల పరిశీలన

లండన్, మార్చి 22: బ్రిటన్‌లో కార్మికులకు పనికి తగిన వేతనం లభించకుండా పోతున్నందుకు రష్యానుంచి వచ్చిన 15 రోజులపాటు బ్రిటన్‌లో పర్యటించిన 7 గురు సోవియెట్ మహిళలు విచారించారు.

అయితే బ్రిటన్‌లో ప్రజలంతా శాంతిని వాంఛిస్తున్నందుకు వారు సంతోషిస్తూ, సోవియట్ ప్రజలతో సహవాసాన్ని నెరపడం యీ శాంతి రక్షణకు అవసరమని అంతా తలుస్తున్నట్లు ప్రకటించారు.

సోవియెట్ రష్యాలో కాన్ సెంట్రేషన్ క్యాంపులలో 15 లక్షల మంది ప్రజలు మగ్గిపోతున్న మాటనిజమేనా అని ఒకరు అడుగగా అట్టి అబద్ధాలకు జవాబు అనవసరం, అని వారు అన్నారు.

వీరితోగూడా హంగరీ, రుమేనియా, ఫ్రాన్సులనుంచి [illegible] కొందరు [illegible]

మొరాక్కో విషయమై ఫ్రాన్సుతో పాకిస్తాన్ సంప్రతింపులు

కరాచీ, మార్చి 21: మొరాక్కో స్థితిగతులను గురించి పాకిస్తాన్ ప్రభుత్వం ఫ్రాంచి ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నదనీ, మొరాక్కోలో స్థితిగతులు ఎలా ఉన్నదీ పరిశీలించే నిమిత్తం ఒక అధికారిని మొరాక్కో పంపవలసిందిగా ఫ్రాంచి ప్రభుత్వం ఇటీవల పాకిస్తాన్ ప్రభుత్వానికి సూచించిందనీ, ప్రధాన మంత్రి లియాకతాలీఖాన్ పార్లమెంటులో ఈ వేళ ప్రకటించాడు.

టిబెట్ సమస్య

పరిష్కారపథకంపై త్వరలో చర్చలు

కాలింపాంగ్, మార్చి: 22: టిబెట్టు సమస్యా పరిష్కారం నిమిత్తం ఒక కొత్త పథకం తయారైనట్లున్నా, చైనా ప్రభుత్వం, టిబెట్టు రాయబారవర్గం కలిసి దీన్ని త్వరలోనే చర్చింపనున్నట్లున్నూ తెలుస్తున్నది.

టిబెట్టు రాయబారవర్గం బాయకుడు సాంగ్‌గా బూయాటుంగ్ నుంచి పెకింగ్ కు పయనమై పోతున్నారు. దలైలామా ప్రస్తుతం యూటుంగ్‌లోనే వున్నారు. ఈ పథకాన్ని గూర్చి ఆయన లామాతో గూడా చర్చలు జరిపారు.

పశ్చిమ పంజాబు ఎన్నికఫలితాలు

లాహోర్, మార్చి 21: పశ్చిమ పంజాబులో జరిగిన జనరలు ఎన్నికలలో ఇంతవరకు తెలిపిన ఫలితాలనుబట్టి ముస్లింలీగుకు 140 సీట్లు, జిన్నా అవామీ ముస్లింలీగుకు 61 సీట్లు, ఆజాద్ పాకిస్తాన్‌పార్టీకి 1 సీటు, స్వతంత్ర అభ్యర్థులకు 9 సీట్లు వచ్చాయి.

అల్పసంఖ్యాక వర్గాల సీట్లు, యూనివర్సిటీ సీటు ఒకటి, ముస్లిం టెరిటోరియల్ సీట్లు తొమ్మిది వీటి ఫలితాలు ఇంకా తేలలేదు.

ఎన్నికల ఫలితాలు మార్చి 26 వ తేదీన అధికారికత్వా ప్రకటించబడతాయి. శాసన సభ ముస్లింలీగుపార్టీ మార్చి 30 వ గురువారమై కొత్తగా ఆయుపట్టి ఎన్నుకుంటుంది.

శుహ్రావర్దీ ప్రకటన

లాహోరు, మార్చి 21: పంజాబులో ఇటీవల జరిగిన ఎన్నికల వ్యవహారం అంతా ఒక నాటకంగా నడిచింది అని ఇప్పుడు జరిపిన ఈ ఎన్నికలను రద్దుచేసి కొత్తఎన్నికలు జరపాలనీ, జిన్నా అవామీ ముస్లింలీగు నాయకుడు సుహ్రావర్దీ ఈ వేళ ఉద్ఘాటించాడు.

పోలీసులు ఉద్యోగులు పోటర్ల మీద చేసిన జులుం యింతా అంతాకాదనీ, పోట్లపెట్టెలు తెరచి కాగితాలు తారుమారు చెయ్యడం దగ్గర్నుంచి పోటర్లను బెదిరించడం దాకా ఎన్ని అవకతవకలు అన్యాయాలూ చెయ్యాలో అన్నీ జరిగాయనీ, ప్రభువుల పక్ష [illegible] ఇదివిషయాన్ని గూర్చి వచ్చిన ప్రశ్నలకు ప్రత్యుత్తరం ఇస్తూ లార్డ్ హాండర్సన్ ఈ విషయాన్ని ప్రస్తుతంసమితి ముందుకు తీసుకుపోవడం మంచిది కాదని చెప్పారు.

ఇంతకంటే మాట్లాడకుండా 92 వ వెక్షనే శాశ్వతంగా ఉంచేస్తే పోయేదనీ, ఆయన అన్నాడు. "ప్రజలు ఎన్నికల్లో జరిగిన ఈ అన్యాయాలకు క్రోధావేశపరవశులైఉన్నారు ప్రభుత్వం ఈ అక్రమాలు తాము గమనించలేదని నటిస్తే నమ్మేవాళ్లు ఎవ్వరూలేరు."

పర్షియా నూనెకంపెనీ

అమెరికాతో సంప్రతిస్తున్నట్లు కామన్సులో మారిసన్ వివరణ

లండన్, మార్చి 21: ఆంగ్లో-ఇరానియన్ నూనెకంపెనీని సంరక్షించడానికి బ్రిటిష్ సర్వవిధాలా ప్రయత్నం చేస్తుందని బ్రిటిష్ విదేశాంగ మంత్రి హెర్బర్ట్ మారిసన్ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

పర్షియన్ ప్రభుత్వం దీన్ని జాతీయం చేయగలదని ప్రకటించి వుంది. టెహ్రాన్‌లో ఏదో గందరగోళం బయలు దేరినంతమాత్రంతో అంతర్జాతీయ ఖ్యాతి కల్గిన దీనిని గాలికి వదలలేమన్న హామీని ఇయ్యవలసిందని సభ్యులు ప్రభుత్వాన్ని అర్థించారు. ఈ విషయంలో తన అభిప్రాయాలు గూడా అట్లాగే వున్నాయని, దీన్ని తాను హృదయానికి పట్టించుకు చూస్తున్నానని మారిసన్ జవాబు చెప్పారు. దీని విషయమై మధ్య ప్రాచ్యాలలో నూనెగనులతో సంబంధం వున్న, అమెరికా మొదలైన దేశాలతో సమాలోచనలు జరపడం మంచిది కాదా అని టోరీ సభ్యుడు లియొనార్డ్ గమ్మాన్స్ సూచించారు. ప్రభుత్వం అట్టి రాజ్యాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు మారిసన్ వెల్లడి చేశారు.

పర్షియా నూనెగనుల ప్రాముఖ్యాన్ని పాటించి ఆ రాజ్యానికి దురాక్రమణ భయం లేకుండా బ్రిటన్ తగిన హామీలు ఇవ్వడం మంచిదని మరొకరన్నారు. పర్షియా స్వతంత్రంగానూ, స్థిరంగానూ, సౌభాగ్య వంతంగానూ వుండాలన్నదే బ్రిటన్ ఆశయమని మారిసన్ జవాబిచ్చారు.

చైనా నుండి బియ్యం

హాంకాంగ్, మార్చి 22: చైనా నుండి మదరాసుకేవుకు త్వరలోనే కొంతబియ్యం రవాణా కాగలవని గతరాత్రి పెకింగు రేడియో ప్రకటించింది.

లోగడ ఫిబ్రవరి 19 వ తేదీన, 29 వ తేదీన కలకత్తాకు చైనా నుండి 18 వేల టన్నుల బియ్యం దిగుమతి అయినాయి.

ఫ్రెంచి రైల్వే కార్మికుల సమ్మె నిర్ణయం

పారిస్, మార్చి 21: ఫ్రాన్సులో రైల్వే కార్మికులు ప్రభుత్వంచేసిన విజ్ఞప్తులను కాలదన్ని 48 గంటలపాటు సమ్మెచేయడానికి నిశ్చయించారు. వీరు కమ్యూనిస్టు యూనియన్‌లకు చెందినవారుకారు.

అయినా ప్రభుత్వం కమ్యూనిస్టులుగూడా వీరితో చేతులుకలిపి, సమ్మెను 48 గంటలకంటె ఎక్కువకాలంపాటు కొనసాగేటట్లు చూడగలరని భయపడుతున్నది.

వీరేగాక, పారిస్‌లో గాస్, ఎలక్ట్రిసిటీ కార్మికులు, బాటర్ వర్క్స్ కార్మికులు గూడా సమ్మెకు దిగివున్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, కర్మాగారాలలోని కార్మికులుగూడా సమ్మెకు దిగవలసి వస్తుందేమో అని భయపడుతున్నారు.

[illegible] రైళ్లు ఆగకుండా నూనెనిల్వలు అవసరమైనంతవరకు పథకాన్ని ఒకదాన్ని విధించేశారు.

బ్రిటిష్ ప్రధాని అట్లీ

లండన్, మార్చి 21: బ్రిటిష్ ప్రధాని అట్లీ శరీరారోగ్యం చక్కగా ఉన్నదీ లేనిదీ పరీక్ష చేయించుకొనటానికి నేడు ఒక అస్పత్రిలో చేరారు.

మూడు సంవత్సరాల కిందట పేగులో పుండు ఏర్పడి ఈయన చికిత్సపొందారు. ఇటీవల మళ్లీ, భోజనానంతరం కొంచం బాధగా ఉంటున్నదట.

మిల్లు బట్టల పరిశ్రమకు ఇవి చాలామంచిరోజులని మెహతాబ్

అహ్మదాబాద్, మార్చి 22: భారతప్రభుత్వ వాణిజ్య పరిశ్రమలశాఖ మంత్రి శ్రీహరికృష్ణ మెహతాబ్‌గారు నేటి ఉదయము మిల్లుపారిశ్రామికుల అష్టమ యావద్భారత సభను ప్రారంభించుచూ మిల్లుబట్టల పరిశ్రమ గడ్డుపరిస్థితి నెదుర్కొనుటలేదని ఉద్ఘాటించిరి. పరిశ్రమలో విషమపరిస్థితి యేమియు లేదని ఆయన ఈసభకు వచ్చిన పారిశ్రామికులకును, కార్మికులకును ఇతరులకును హామీ యిచ్చిరి. మిల్లుబట్టల పరిశ్రమకు యివి చాలా మంచిరోజులని ఆయన చెప్పెను. స్థానికావసరములకుగాను దేశములో చిన్న మిల్లులను స్థాపించి పెద్ద మిల్లులు ఉత్పత్తి చేయు బట్టను యితరదేశములకు ఎగుమతిచేయవలెనని ఆయన చెప్పెను. మన ఎగుమతులు వృద్ధికావలెనని, మన ఎగుమతులు తగ్గినయెడల దేశక్షేమమునకు భంగము కలుగునని మెహతాబ్ గారనిరి.

అమెరికన్ సైన్యాభివృద్ధి

ప్రెసిడెంటు ట్రూమను ప్రకటన

కీవెస్టు (ఫ్లోరిగా), మార్చి 21: కొరియా మీద దండయాత్ర సాగింపబడిన దాదిగా ఇప్పటికి అమెరికను సైన్యము రెండింతలుగా వృద్ధి చేయబడినదని అమెరికా ప్రెసిడెంటయిన ట్రూమను నేడు చెల్లడించెను. సైనిక శాఖా కార్యదర్శియగు జార్జి మార్షలుకున్ను ప్రెసిడెంటు ట్రూమనుకున్ను పరస్పరముగా నడిచిన కొన్ని టెలిగ్రాములవల్ల ప్రస్తుతము అమెరికాకు 29 లక్షల సేనకలదని తెలియుచున్నది. గత జూను 25వ తేదిని అమెరికాకు గల సేనకంటె యిప్పుడు రెట్టింపు అయినది. అనగా 9 మాసములలో ద్విగుణీకృతమైనదని జార్జి మార్షలు తన టెలిగ్రాములో తెలియజేసెను. అందుకు ప్రెసిడెంటు ట్రూమను సైనిక శాఖాధికారుల నందరిని అభినందించుచు తిరిగి టెలిగ్రాము పంపెను. కొరియా యుద్ధానికి పూర్వము అమెరికనుసేన 14,58,000 మాత్రమే యుండెను. వీలైనంత త్వరలో అమెరికనుసేన 85 లక్షల సేన ఏర్పడ వలెనని ట్రూమను నిర్ణయించెను. 40 లక్షలవరకు పెంచవలెననే సంకల్ప ప్రయత్నముల నెదుర్కొడుటకు అమెరికా పార్లమెంటులోని నాయక ప్రముఖులు కొందరు తమశక్తికొలది ప్రతిఘటిస్తున్నారు. అమెరికను సైన్యాభివృద్ధిని గూర్చి జార్జి మార్షలుకు ప్రెసిడెంటు ట్రూమనుకు మధ్య నడిచిన టెలిగ్రాములు ప్రపంచమంతటను రేడియోద్వారా ప్రచారము చేయబడెను.



గంటల పంచాంగం

వికృతి సం॥ ఫాల్గున శు॥ పూర్ణిమ
1951 సం॥ మార్చి 23 శుక్రవారం

శు॥ పూర్ణిమ ప 4-19 ఉష సా 6-19 వర్జ్యం రా 2-21 ల 3-58 వ.

బు॥ ప్రథమ మార్చి 24 శనివారం
శ॥ ప్రథమ ప 2-34 హస్త సా 5-15 వర్జ్యం రా 12-46 ల 2-17 వ.

ఆంధ్రపత్రిక

ఓడలేయని యీవరించిన సరవరు,
యప్రతిమము తన మనంబున కగు దా
నాదులకు పవిపేయకునికి పరాయణము
పరమదరమ్మపథములు కెల్లన్. (మహాభారతము)

వికృతి సం॥ ఫాల్గున శు॥ పూర్ణిమ
శుక్రవారం

గానకళాభివృద్ధి

"గానకళకు నేడున్న ప్రజాదరణ చాలదు శాస్త్రయుక్తమైన సంగీతమును ఆనందించి, ఆదరింపగలవారు ఆంధ్రులలో బహుకొద్దిమందిగలరు. సినిమా సంగీతమె ప్రజాదరణను పొందుచున్నది." అని ఆస్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు రాజమహేంద్రవరమున ఆంధ్రగాన కళా పరిషత్సభల ప్రారంభించుచు వెల్లడించిన అభిప్రాయములతో ఏకీభవించనివారు ఉండరు. 'సినిమా పాటల' వలన ఒక్క కర్నాటక సంగీతము నకేగాక, అటు ఔత్తరాహిక శాస్త్రీయ సంగీతమునకును తగినంత ప్రోత్సాహము, ఆదరణ లేకున్నది. పై పెచ్చు చాలాభాగము నేటి తెనుగు సినిమాలందు, పాటలకు సంబంధించినంత వరకు, జాతీయత తగ్గి హిందీపాటల బాణీ అనుకరింపబడుచున్నది. సాహిత్యమునకు స్వర కల్పన చేయుటకుగాక స్వరమునకు సాహిత్యకల్పన చేయుటవలన తెనుగు సినిమా పాటలందు రసయితలస్వీయ ప్రతిభగాని, తెనుగు జాతీయతగాని ప్రతిబింబించుట లేదు.

ఈ పద్ధతివలన ప్రజాబాహుళ్యమునందు మరొక దురభిప్రాయము కూడ కలుగుచున్నది. సినిమాపాటలే హిందూస్తానీ సంగీతమని, ఆ సంగీతము కర్నాటక సంగీతముకంటె అత్యుత్కృష్టతరముగ నుండునని సామాన్య ప్రజలు భావించుచుండిరి. యథార్థమునకు శాస్త్రీయసంగీతము అది కర్నాటకమైనను, హిందూస్తానీదైనను జనరంజకత్వమునకు సంబంధించి ఒకే విధముగనుండును. ఈ సత్యమును ప్రజాబాహుళ్యమునందు ప్రచారమొనర్చిన 'హిందూస్తానీ సంగీతము'పైగల అభిమానము తగ్గక పోయినను కర్నాటకసంగీతముపైగల నిరాదరణ తగ్గగలదు. "శాస్త్రయుక్త సంగీతమును ప్రచారములోనికి తెచ్చుటకు ఆంధ్రగానకళా పరిషత్తులవంటి సంస్థలు ప్రయత్నింపవలెను" అని శ్రీ గోపాల రెడ్డిగారు సూచించుటలో వారి యుద్దేశ్యమదియేయైయుండవచ్చును.

ఈ సందర్భమున ఆర్థికమంత్రి చేసిన మరొక సూచనకూడ ఆంధ్రప్రజలు, సంగీత విద్వాంసులు గమనింపవలసియున్నది. ఆంధ్రకు ప్రత్యేకముగ ఒక గానకళాశాలను స్థాపించుట అత్యంతావశ్యకము. విజయవాడ రేడియో కార్యక్రమములపై ఇటీవల జరిగిన వాదోపవాదములను గుర్తించినవారందరికి ఈ విషయము స్పష్టముగాగలదు. గోపాలరెడ్డిగారి సలహా ప్రకారము తూర్పుగోదావరి జిల్లావారు ఆంధ్రగానకళాపరిషత్తు ద్వారా ఇట్టి కళాశాల స్థాపన తమ తూముకొనిన, ఆ ప్రయత్నము సఫలమగుటకు యావదాంధ్రము సహకరించుట చేయగలదు.

రాష్ట్రమునందలి ప్రధాన నగరములందు గానసభలు ఏర్పరచి ప్రజలలో అభిరుచిని కల్పించిన గానకళకు ఎక్కువ ఆదరణ లభించగలదు. ఆంధ్రవిశ్వవిద్యాలయము వారును ఇట్టి కళాశాల స్థాపనకు అవసరమైన సహాయము చేయవలెను. మద్రాసు విశ్వవిద్యాలయములో ఉన్నన్ని అనుకూలతలు మనకు వైనను వీరు కల్పింపవలెను.

మధ్యభారతలో భోపాల్ విలీనావకాశము

భారత ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 21: భోపాలు సంస్థాన భవిష్యత్ పరిపాలనా వ్యవస్థను గూర్చియు, పరిసర రాష్ట్రములలో దానిని లీనముచేయు అవకాశమును గూర్చియు భారత ప్రభుత్వము వారు పరిశీలించు చున్నారని నేడిచ్చట తెలియవచ్చెను. ప్రస్తుత ఒడంబడిక వచ్చిన రించి 5 ఏండ్ల వరకు భారత ప్రభుత్వము వారు భోపాలును పరిపాలించి తరువాత పరిస్థితులను పరిశీలించిన వాటి మార్పులకు భంగము కలగని విధమున నిర్ణయము గావింపవలసియున్నది. ఐనప్పటికి, 'సి' తరగతి రాష్ట్రముల పరిపాలనా వ్యవస్థయంతయు పరిశీలనలో నుండుటచేత, ఈ రాష్ట్రములలో మార్పులు జరుపదలచు చుండుట చేతను ఈ విషయము జరుగనైనది. ఇది యిట్లుండ భోపాలును మధ్య భారతములో లీనము చేయవలెనని మధ్యభారత మంత్రి వర్గమువారు మరలలోరినట్లు తెలియుచున్నది.

ఈ విషయమును భారత ప్రభుత్వమువారు శ్రద్ధగా పరిశీలించు చున్నారని అభిజ్ఞ వర్గములవారు చెప్పుచున్నారు. ఐనప్పటికి, సంస్థాన క్షేమ లాభములను విచారించియే ఒడంబడికకు భిన్నముగా చేయుచున్నారని మొదట భారతప్రభుత్వ సంస్థాన శాఖవారు భోపాలు నవాబుకు పచ్చచెప్పవలసి యుండురని ఈ అభిజ్ఞ వర్గముల వారనుచున్నారు. విచారణానంతరము భోపాలును పరిసర రాష్ట్రములో లీనము చేయుటయే సంస్థానమునకు శ్రేయోదాయకముగా నుండునని తేలిన యెడల సంస్థాన శాఖవారికి తోడ్పడు మాచనను నవాబుచే స్వయముగా గావింపెనని గత వారము శ్రీ గోపాలస్వామి అయ్యంగారు పార్లమెంటులో చెప్పియుండిరి. నవాబును సంతృప్తిపరుచుట కష్టమని సంస్థాన శాఖవారు భావించుటలేదు. భోపాలు 1949 సం॥ జూన్ మాసములో కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష పాలనక్రిందికి వచ్చెను.

స్విట్జర్లాండులోని భారత రాయబారి దేశాయి మృతి

బెర్నీ, మార్చి 21: బెర్నీ యందలి భారత రాయబారి శ్రీ ధీరూభాయ్ దేశాయి గారు నేడిచ్చట హృదయకవలన మూగిపోవుటవల్ల మరణించిరి. కొన్నాళ్లుగా దేశాయి గారు జబ్బుగానున్నారు. కొంతకాలము ఆసుపత్రి [illegible] స్వగృహమునకు తిరిగివచ్చెను. నేటిరాత్రి ఆయనకు కొంచెము నింపాదిగా నున్నదని తెలిసెను. దేశాయిగారు తన వైద్యులతో మాట్లాడుచుండెను. వారితో కలిసిన వ్వుచుండెను. ఆ సమయమున పాపము ఆయన హఠాత్తుగా మరణించెను. 1948 సం॥ మార్చి 8 వ తేదీనుండి ఆయన బరన్‌లో భారత రాయబారిగా నుండెను. స్విట్జర్లాండు నందలి విదేశ రాయబారులకు, స్విస్ ప్రభుత్వమువారికి, స్విస్ ప్రజలకును ఆయన చాలా యిష్టుడుగానుండెను. దేశాయి గారి మరణమును స్విస్ వార్తాసంఘము సంతాప పూర్వకముగా ప్రకటించుచు స్విట్జర్లాండునందలి ప్రథమ భారత రాయబారి అతిసరసుడని, ఉన్నతాశయములు కలవాడని, స్విట్జర్లాండు అభివృద్ధిపట్ల అత్యంతశ్రద్ధవహించుచుండెనని నుడివెను. వీరుభూలాభాయి దేశాయిసుమారుడు.

శాసన సభల కాంగ్రెసు పక్ష వార్షిక సమావేశం

సెన్నపట్నం, మార్చి 22: పి. ఎస్. కుమారస్వామి రాజాగారి అధ్యక్షతను నిన్న సాయంత్రం రాజాజీ హాలులో జరిగిన శాసన సభల కాంగ్రెసుపక్ష వార్షికసమావేశములో అ. భా. కాంగ్రెసు కార్యదర్శి మోహన్‌లాల్ గౌతమ్ మాట్లాడుతూ కాంగ్రెసు సంస్థ ప్రచారము లేక దెబ్బతిని దున్నదనిరి. ప్రభుత్వంవారు పరిపాలనలోకి వచ్చినప్పటి నుంచియు చేసిన ఘనకార్యముల ప్రచురించి ప్రజలలో ప్రచారముచేయవలెననియు, కాంగ్రెసు సంస్థను పునరుజ్జీవనచేసి బలపరచవలసి ఉన్నదనిరి.

ఒక్క ఉత్తర ప్రదేశములోనే దుర్వార్తనకు 7 వేల మంది పోలీసు ఉద్యోగులను బర్తరఫుచేసినారనియు, వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు నెగ్గుట తథ్యమనియు, కాంగ్రెసు తప్ప దేశానికి సాయకత్వం ఇవ్వగల పక్షంలేదనియు తెలిపిరి. 207 మంది సభ్యులలో 78 మంది మూకుమ్మడిగా రాజీనామా చేయగలరని కొత్తగా కార్యదర్శియగు కిట్టి అమ్మాళ్ అమ్మగారు, కృష్ణస్థానే అరుణా కలంగారలు కొత్తగా కార్యదర్శులనుకున్నారు. మిగతా వారందరూ పాతవారే.

రాజీనామా ఉద్దేశ్యం విజయలక్ష్మికి లేదట

బాపట్ల, మార్చి 21: తనకు తెలిసినంత వరకు తన ఉద్యోగమునకు రాజీనామాయిచ్చు జాంధళ భారత రాయబారి శ్రీమతి విజయలక్ష్మిపండిట్ వెలిబుచ్చలేదని ఇచ్చటి భారత రాయబారవర్గ మంత్రి కొలహాలగారు శ్రీ పి. యల్. ధంజాల్‌గారు నేడు చెప్పిరి.

బాపట్ల యందలి భారత రాయబారి పదవిని తాను విసర్జించగోరుచుండెనని డా॥ కేస్కారు గారిచించిన ప్రకటనకు శ్రీమతి పండిట్ ఆశ్చర్యము వెలిబుచ్చినట్లు తెలియుచున్నది. తన భవిష్యత్తునుగూర్చి ఆమె భారతప్రభుత్వమునకు రెండు నెలల క్రితమే తెలిపియుండెనని తెలియుచున్నది.

పాకిస్థాన్ సైనికకుట్రలో కమ్యూనిస్టు ప్రేరేపణ

లియాకతాలీ ప్రకటన

కరాచీ, మార్చి 21: పాకిస్థాన్ ప్రధాన మంత్రి లియాకతాలీఖాన్ నేడు పాకిస్థాన్ పార్లమెంటులో యీ క్రిందిసంగతులను నల్లడించెను.

మార్చి 9 వ తేదిని ఒక పెద్ద కుట్రజరుపుచున్నదని లాహోరులో నేను పల్లడిచేసియుంటిని. ఈ కుట్రమూలంగా పాకిస్థాను ప్రభుత్వమువంతటిని సైనికాధికారుల నిరంకుశ నియంతృత్వ పరిపాలనక్రిందకు తీసుకొని వచ్చి కమ్యూనిస్టుప్రభుత్వ పద్ధతిగా ఒక ప్రభుత్వమును పాకిస్థానులో నెలకొల్పవలెనని ప్రయత్నింపబడెను. పాకిస్థానురాజ్యములో అట్టి కొత్తరాజ్యాంగ విధానమును సిద్ధము చేయుటకొరకును గూడ నూతన ఆర్థికవిధానమును అమలుపరచుట కొరకును ఒకానొక పరదేశం నుండి కార్యనిర్వాహకవర్గమును రప్పించుటకు కూడా ఉద్దేశింపబడెను. ఆ పరదేశమేదో వెల్లడింపజాలదు. ఈ కుట్రకుకారకులుగా పట్టుబడినవారి నేరవిచారణ జరుపబడును. కాని దేశభద్రతకు భంగముకలుగకుండా అనుసరించవలసిన కట్టుదిట్టములకు లోబడిజరుపబడును. ఈ కుట్రలో కథానాయకుడు మేజరు జనరలు అక్బరు ఖానుగారు. ఆయనకు కుడిభుజంగా యం. ఏ. లతీఫ్ పనిచేసెను. వీరిద్దరు ఉద్యోగపదవుల నుండి బర్తరఫు చేయబడిరి. ప్రస్తుతము అరెస్టులోనున్నారు. తాకుట్రదారు లిద్దరును తమ సంకల్పమును రాజ్యాంగవిధానమునకు బద్ధులై లేదా ప్రజాసమ్మతితో సాధించుటకు సాధ్యముకాదని గ్రహించిరి. అందువల్ల కమ్యూనిస్టు మద్దతుతోడను, విప్లవకారులను వారి లోడ్డాటలతోను సైన్యంలో తాము పురిగొల్పి తమపైపుకు తిప్పుకోగల్గిన సేనల సహాయంతో ఆయుధ బలప్రయోగంతో యీపనిని సాధింపవలెనని నిశ్చయించుకొన్నారు. క్షుద్ర పెద్ద మిలిటరీ అధికారులను, సివిలు అధికారులను తొలగించివేసి ప్రభుత్వాధికారమును తామే వశపరచుకోదలంచిరి. ఈ విధంగా ప్రభుత్వమందున్న సివిలు అధికారులను మిలిటరీ అధికారులను తొలగించి వేసిన పిమ్మట దేశములో సర్వత్ర తమ సైనికాధికారమును నెలకొల్పవలెనని ఉద్దేశించిరి. అటుపిమ్మట కమ్యూనిస్టు ప్రభుత్వ పద్ధతి నే తమ మిలిటరీ అధికారమక్రింద ఏర్పాటు చేయదలంచిరి.

పార్లమెంటు సభ్యుడైన నూర్ అహమ్మదు గారు యీ క్రిందిరీతిగా ప్రశ్న అడిగినందువల్ల లియాకతాలీ ఖానుగారు, సైనిక శాఖమంత్రి పై వివరములను చెప్పిరి. ప్రశ్న :—పాకిస్థాను ప్రభుత్వమును కూలద్రోయుటకును, పాకిస్థానులో సంక్షోభమును కలుగజేయుటకును ప్రయత్నించిన కుట్రదారులను శిక్షించుటకై చేయబడిన ప్రయత్నములను పాకిస్థానులో విద్రోహచర్యలను నిరోధించుటకై చేయబడిన ప్రయత్నములను వివరించెనరా?

లియాకతాలీఖాను గారు పై ప్రశ్నకు జవాబుచెప్పుచు ఇంకను యీక్రిందివిషయము చెప్పిరి.

పాకిస్థాను రక్షణ కొరకైన సైనికబలమును మరింత కట్టుదిట్టము చేయుచున్నాము. తత్సంబంధమైన వివరములు నిప్పుడు చెప్పజాలము.

టిబెట్టులోని ప్రస్తుత పరిస్థితులను బట్టి పాకిస్థాను రాజ్యపు తూర్పు సరిహద్దు ప్రాంతములను బందోబస్తుచేయుటకై ఏ మైన ప్రత్యేక చర్యలను అమలు జరుపుచున్నారా అనే ప్రశ్నకు లియాకతాలీఖాను పైరీతిగా జవాబు చెప్పెను. ప్రత్యేకంగా కొన్ని విద్యాశాలలలోని విద్యార్థులకు సైనికశిక్షణ కొనసాగు నిమిత్తము ఏర్పాటు చేయదలంచితిమనిరి.

రాయబార కార్యాలయాల వ్యయం

న్యూఢిల్లీ, మార్చి 21: భారతదేశంవలె యింత తక్కువ ఖర్చుతో ఇన్ని విదేశాలలో రాయబార కార్యాలయాలను నుమర్దంగా నడుపుతున్న దేశం మరొకటి ప్రపంచంలో లేనేలేదని చెప్పవచ్చునని, రాయబార కార్యాలయములమీద భారత ప్రభుత్వం సాలీనా 265 లక్షలు అంటే దేశ ఆదాయంలో నూరింట 12 అణాలకు తక్కువగా ఖర్చు పెడుతున్నదని, భారతప్రభుత్వ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ కె. పి. ఎస్. మీనన్ గారు ఈవేళ రేడియోలో ప్రసంగిస్తూ చెప్పారు.

బర్తా పార్లమెంటు సభ్యులసమ్మె

రంగూన్, మార్చి 20: బర్తా పార్లమెంటులోని సభ్యులు మాకు స్వాతంత్ర్యములను కొన్నింటిని తొలగించిరనే కారణముచేత ప్రభుత్వప్రతిపక్షనాయకులైన 15 మంది సభ్యులు అందుకు అధిక్షేపించుచు సభలోనే ఉండి 26 గంటలసేపు భీష్మించి సమ్మెచేసినేటి సాయంకాలము 5 గంటలకు పార్లమెంటు భవనములోనుండి బయటపోయిరి. వారు పార్లమెంటు భవనములో నుండి నిష్క్రమించి పోవుచుండగా జనసమూహములు వారికి జయజయధ్వనులు పల్కెను. ఆ గుంపులో ముఖ్యంగా కార్మికులు హెచ్చుగా నున్నారు. బయటికివచ్చిన మంత్రులకు పూలదండలను నమర్పించి సత్కరించిరి. ఈ వామపక్ష సభ్యులకు సాయకులైన ఆంగ్ సాన్‌గారు నిన్న సాయంకాలము 8 గంటలకు సమ్మె ప్రారంభమైనప్పుడు బయట్లో చెప్పిరి: ప్రజాసామాన్య క్షేమార్థమై చేయబడిన ప్రతిపాదన అను విసుటకు పార్లమెంటు నిరాకరించినందున యీ సమ్మె చేయవలసి వచ్చినదనిరి. సభలో భీష్మించి కూర్చుండిన సభ్యులలో ఒక స్త్రీ సభ్యురాలు కూడా కలదు. వీరు సభలోనే కదలక కూర్చుండినందున రాత్రి యంతయును సైనికులు తమపాకలలో అక్కడ కాపలా యుండిరి. శరణుజొచ్చుటకు పరుపులు కూడా లేకుండా ఆ సభ్యులు సభామందిరంలో సేలమీదను, కొయ్యబల్లల మీదను పడుకుండిరి.

రాష్ట్రంలో చేనేత మగ్గాల సంఖ్యల సేకరణకు ప్రయత్నం

జరుగుతున్నట్లు అసెంబ్లీలో మంత్రి ప్రకటన

మదరాసు, మార్చి 22: పరిశ్రమలమంత్రి శ్రీ పెరుమాళ్‌స్వామి రెడ్డి నేడు అసెంబ్లీలో శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య ప్రశ్నకు సమాధానమిచ్చుచు నూలు పంపిణీకి 'లాంఛనప్రాయముగ రేషనింగు అమలుజరిగినదరిమిలా రాష్ట్రములోని చేనుగ్గముల లెక్కతీయించుట జరిగినదనియు, 1945 లో తీసిన లెక్కలను ఆధారముగ తీసుకొని నూలు సలహాసంఘమువారు సరిచూచిన తరువాత అవసరమైన మార్పులు, చేర్పులు చేయవలెనని కలెక్టర్లకు వుత్తర్వులు ఇవ్వబడినవని తెలిపిరి.

ఇంకనూ సమాధానములో అన్ని జిల్లాలలో లెక్కలు తీయుట పూర్తికాలేదని చెప్పుచు ఆయాజిల్లాలలో చేమగ్గములు ఈవిధముగ యున్నవనిరి.

అనంతపురం 16,511, చిత్తూరు 27089, గుంటూరు 31,002, తంజావూరు 10298 విశాఖపట్నం 15,541 కడప 30,897, బళ్ళారి 18177 మదరాసు 8736, మధుర 30,860, కృష్ణా 11,537, శ్రీకాకుళము 20,746, తిరుచినాపల్లి 23,949 పశ్చిమ గోదావరి 17,436 చ. కెనరా 8003.

నెలనెలకు కోటాలు మారుచున్నవనీ, 1950 ఆగస్టులో 18,675, సెప్టెంబరులో 16,331, అక్టోబరులో 12,232 జేళ్ళు అలాటుచేయబడినవని చెప్పి పైనెలలో ఏనంబరు క్రింద ఎన్ని జేళ్లు ప్రత్యేకించినదీ కూడ తెలిపిరి.

వచ్చేనూలు సరిపోదనియు, నూలు వుత్పత్తి పంపిణీలకు బాధ్యతవహించిన ఇండియా ప్రభుత్వమును నూలు సప్లయి ఎక్కువచేయవలెనని కోరుచున్నను వారు సప్లయిలను పెంచలేకుండా యున్నారనియు ఎనుమతులు నిషేధించబడినందున యూనియన్ మంత్రి వెల్లడించినట్లు 1951 ఏప్రియల్‌లో పరిస్థితి బాగుపడుతుందని ఆశించుచున్నామని పరిశ్రమల మంత్రి తెలిపిరి.

శ్రీ పి. వి. సుబ్బయ్య: నేతవారు ఎక్కువగ నున్నచోట్లనే నూలు పంపిణీల ఏర్పాటు చేయుదురా?

శ్రీ॥ రెడ్డి: వీలుగ వుండేచోట్ల నూలు వర్తకులను ఏర్పాటు చేయవలెనని కలెక్టర్లకు వుత్తర్వు చేసియున్నాము.

శ్రీ దినకరి: 1945 లెక్కల ఆధారముమీద నూలు ఇవ్వవలెనని ఎప్పుడు వుత్తర్వు చేసిరి.

శ్రీ॥ రెడ్డి: 1945 లెక్కలను బట్టి నూలు పంపిణీ చేయుదురు. ఎక్కువ నూలు వచ్చిన ఇతరులకు ఇచ్చెదరు.

మరొక సభ్యుని ప్రశ్నకు సమాధానమిచ్చుచు సంబరునుబట్టి నూలు పంపిణీకి ఏర్పాటు చేయవలెనని వుత్తర్వు జారీ చేసినామనిరి.

శ్రీ జగ్గరాజు: ఎన్ని నుగ్గములకు ఎంత మంది లైసెన్సీలు వుండవలెనని ప్రభుత్వ అభిప్రాయమెటో తెలిపెదరా?

శ్రీ పెరుమాళ్‌స్వామిరెడ్డి: రెండువందల మగ్గములకు ఒక లైసెన్సుదారుడు వుండవలెనని ప్రభుత్వమువారి అంచనా.

శ్రీ విశ్వనాథం: 1945 లో లెక్కలననుసరించి నూలు ఇచ్చెదమన్న 1950 లో వచ్చిన మగ్గములకు నూలు ఇవ్వరా?

శ్రీ॥ రెడ్డి: 1945 లెక్కలననుసరించి నూలు ఇచ్చెదరు. పంపిణీ నూలు సలహా సంఘము శిఫార్సు ననుసరించి చేయుదురు.

కార్మిక సంబంధముల బిల్లు

మదరాసు ప్రభుత్వమువారు కార్మిక సంబంధముల బిల్లు ట్రేడ్ యూనియన్ బిల్లులను ఆమోదించిరని కార్మికమంత్రి శ్రీ సీతారామరెడ్డి నేడు అసెంబ్లీలో తెలిపిరి.

శ్రీ బి. యస్. మూర్తి ప్రశ్నకు సమాధానమిచ్చుచు పై రెండుబిల్లులను అభిప్రాయము నిమిత్తము ఈ ప్రభుత్వమునకు పంపియున్నారని, ప్రభుత్వ అభిప్రాయము పంపియున్నామని తెలిపిరి.

శ్రీ నాగప్ప: ప్రభుత్వమువారు ఇచ్చిన అభిప్రాయమేమిటో తెలిపెదరా.

శ్రీ సీతారామరెడ్డి: ఇప్పుడే తెలుపుటకు వీలు లేదు.

శ్రీ విశ్వనాథముగారి ప్రశ్నకు సమాధానమిచ్చుచు ప్రభుత్వము తరపున అభిప్రాయము ఇచ్చియున్నామనియు, కార్మికులతో సంప్రదించవలసిన అవసరము లేదని మంత్రిగారనిరి. కేంద్రప్రభుత్వము, పార్లమెంటు కార్మికుల అభిప్రాయములను పూర్తిగ తెలుసుకొనియున్నదని కూడ చెప్పిరి.

శ్రీ నాగప్ప: ప్రభుత్వమువారి అభిప్రాయమును పూర్తిగ కోరుటలేదు. రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర బిల్లులను అంగీకరించిందో, నిరాకరించినదో మాత్రము తెలుసుకొనగోరుచున్నాను.

శ్రీ సీతారామరెడ్డి: బిల్లులను అంగీకరించియున్నాము.

హిందీ అధ్యయనకౌలం

హిందీ పరీక్షలకు సంఖ్యను హెచ్చుటగురించి ప్రభుత్వమువారు పరిశీలించుచున్నారనియు, న్యూఢిల్లీ తెరుగులోగ నిర్ణయము జరుగుతుందని సభా నాయకుడు శ్రీ గోపాల రెడ్డిగారు నేడు అసెంబ్లీలో తెలిపిరి.

ఈ ప్రశ్న పురస్కరించుకొని ఒకళ్లిద్దరు సభ్యులు హిందీలో ప్రశ్నలు వేసిరి.

శ్రీ రామస్వామి మొదలియార్ హిందీలో ప్రశ్నలకు హిందీ నేర్పుటకు ప్రభుత్వము వారు ఏమివర్తమాన తీసుకొనిరనిరి.

శ్రీ గోపాలరెడ్డి: ప్రభుత్వము యీ విషయమై శ్రద్ధ వహించుచున్నారు.

తమిళ కాలేజులో హిందీలో కోర్సు

నిమిత్తము ఎంతఖర్చు చేయుచున్నారని అడుగగా గోపాలరెడ్డిగారు ప్రత్యేకముగ ప్రశ్న వేయండనిరి.

శ్రీ విశ్వనాథం: హిందీని ప్రచారముచేసి అలవాటు చేయుటకుగాను శాసనములో ఒక గోలున అసెంబ్లీ కార్యక్రమము హిందీలో జరిపించెదరా? (నవ్వు)

శ్రీ గోపాలరెడ్డి: "మేన్" పార్లమెంటరీ విధానము పరిశీలించి ఒకరోజు నిశ్చయించవచ్చునేగా స్పీకరు చెప్పవలెను.

రాష్ట్రచేనేత సంఘ కనీస కోర్కెలు

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

మద్రాసు, మార్చి 22: చెన్నరాష్ట్ర చేనేత కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, జిల్లా సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు యీ, 19, 20 తేదీలలో యిచ్చట, రాష్ట్ర చేనేత కాంగ్రెస్ అధ్యక్షులైన కోకిన బసవరాజుగారి అధ్యక్షతన సంయుక్తంగా సమావేశమై, చేనేత పారిశ్రామికుల కనీస కోర్కెలను, కేంద్ర రాష్ట్రప్రభుత్వములు, ఏప్రిల్ 15 తేదీకి అంగీకరించి అమలుజరుప పూనుకొనని యెడల, ఆ మరునాటినుంచీ, అనగా 16 వ తేదీనుంచీ, చేనేత కాంగ్రెస్ యాజమాన్యమున, మద్రాసు ప్రభుత్వ కార్యాలయం యెదుట, సత్యాగ్రహము సాగించుటకు ఏకగ్రీవముగా తీర్మానించిరి. సత్యాగ్రహ నిర్వహణకుగాను, కోకిన బసవరాజుగారి అధ్యక్షతన 5 గురు సభ్యులతో, కార్యాచరణ సంఘము యేర్పాటు చేయబడినది.

చేనేత పరిశ్రమకు తక్షణ రక్షణ నిమిత్తం కేంద్ర రాష్ట్రప్రభుత్వములు అనుసరించదగు విధానమును నూచించుచూ, తయారుచేసిన విజ్ఞప్తిని, భారత ప్రధానికి పంపవలసిందిగా కోరుచు మద్రాసు ముఖ్యమంత్రికి అందచేసిరి. మద్రాసు ప్రభుత్వ అభిప్రాయమును జతపరచి, యీ విజ్ఞప్తిని, త్వరలో భారత ప్రధానికి పంపెదరని ముఖ్యమంత్రి కుమారస్వామిరాజాగారు చెప్పిరి.

భారత ప్రధానికి ఉద్దేశింపబడిన యీ విజ్ఞప్తిలో ప్రధానాంశములు:

చేనేతపరిశ్రమ ప్రాధాన్యతను గుర్తించి భారత దేశములో ఈనూరైన నూలునుండి చేనేత పరిశ్రమకు కావలసినంత సప్లయి చేయవలెను. దక్షిణదేశమునందు తయారగు నూలునుండి, మద్రాసురాష్ట్ర చేనేత పరిశ్రమకు ప్రథమదిగా 29780 జేళ్లు సప్లయి చేయవలెను. నూలు ఎగుమతులను పూర్తిగా బందుచేయవలెను. చేనేత పరిశ్రమ శాశ్వతరక్షణకై కాంగ్రెసు ప్లానింగ్ కమిటీ శిఫార్సు చేసినవిధముగా చేనేతబట్టల ఉత్పత్తిని మూడింట రెండువంతులకు, బట్టలయంత్రాల పోటీలేకుండా, చేనేత పరిశ్రమకు రక్షణలను తీయించవలెను. చేనేతపరిశ్రమలో తయారయ్యేబట్టలపైనా, చేనేత పరిశ్రమకు అందచేసే నూలుపైనా అమ్మకపు పన్ను పూర్తిగా తొలగించవలెను. చేనేతపరిశ్రమను, మధ్యవర్తుల చేతినుండి తొలగించి పూర్తిగా సహకార సంఘముల పరము చేయవలెను. ఈ సంఘములలో సభ్యులుగా చేరవలసిన పారిశ్రామికులకు వాటా ధనము క్రింద వడ్డీ లేకుండా రు. 50/- లు అప్పుమంజూరు చేయవలెను. సభ్యులకునిరంతరము పని కల్పించుటకు వీలుగా ప్రాథమిక చేనేత సంఘాలకు కావలసిన పెట్టుబడులను సమకూర్చవలెను. వీటికి నూలు సప్లయి చేయుటకు, ఆ నూలుతో తియారైన బట్టలను కొని విక్రయించుటకు, రాష్ట్ర చేనేత సంఘమునకు వలయగు పెట్టుబడులు పెట్టవలెను. ఖద్దరు ఉత్పత్తిపై యేట్టి నిర్బంధములు లేక, స్వేచ్ఛగా సాగివచ్చుటకుచేనేత పనివారల నిరుద్యోగము తొలగుటకై ఖద్దరు కంట్రోలు ఆర్డరును వెంటనే తొలగించవలెను. తమవారి దుస్థితి నివారించుటకై ఆందోళన సాగించుచున్న చేనేత పారిశ్రామికులపై రాష్ట్ర ప్రభుత్వము పెట్టిన కేసులు, విధించిన శిక్షలు వెంటనే రద్దుకావలెను.

గుంటూరుజిల్లా చేనేత వారికి ప్రభుత్వ సహాయం

కలక్టరు ప్రకటన

గుంటూరు, మార్చి 21: గుంటూరుజిల్లాలో చేనేతకార్మికులకు యింతవరకూ చేసిన సహాయమునుగూర్చి జిల్లాకలక్టరు అరుల్ దాసుగారు యీ క్రిందిప్రకటన గావించియున్నారు.

దుర్భర స్థితిలో నున్న చేనేతకుటుంబములకు నిరుద్యోగ జత్తెములక్రింద ఇప్పటికి రు. 17536-8-0 పంచడమైనది. ఉదారవంతులయిన దాతలవద్ద రు. 22,185-0-0 మేరకు చందాలు వసూలైనవి. ఈ ధనముతో బియ్యముకొని చేనేత కుటుంబములకు పంచిపెట్టుట కుద్దేశింపబడినది. ఇంతవరకు కుటుంబములకు 4 శేర్ల చొప్పున 145 బస్తాల బియ్యం పంచిపెట్టబడినది. అక్కడక్కడ కొద్దిమంది చేనేత పారిశ్రామికులకు యితర వృత్తులు కల్పించివప్పటికి, సామాన్యంగా చేనేత పారిశ్రామికులెవ్వరు గోడ్డు పనిగాని, నెయ్యపు మరమ్మత్తు పనిగాని, మైనరు యిజ్జీ నేమను పనులుగానీ చేయుటకు యిచ్ఛగించుటలేదు.

ఈ నెలలో యింతవరకు యీ జిల్లాకు 900 బేళ్లనూలు కేటాయింపబడినది. 1947 లో అమలులోనున్న మగ్గముల సంఖ్యనుబట్టి యీ జిల్లాకు 497 బేళ్లనూలు కోటాను నిర్ణయించియుండిరి. పామలతా టెక్‌స్టైల్సు లిమిటెడ్ (కెనకానాని) వారివద్ద 165 బేళ్లనూలు సిద్ధంగాయున్నది. అదనముగా నున్న నూలు కేటాయించుటను కంట్రోలు దినుసుల డైరెక్టరును కోరడమైంది.

నిమిత్తము ఎంతఖర్చు చేయుచున్నారని అడుగగా గోపాలరెడ్డిగారు ప్రత్యేకముగ ప్రశ్న వేయండనిరి.

శ్రీ విశ్వనాథం: హిందీని ప్రచారముచేసి అలవాటు చేయుటకుగాను శాసనములో ఒక గోలున అసెంబ్లీ కార్యక్రమము హిందీలో జరిపించెదరా? (నవ్వు)

శ్రీ గోపాలరెడ్డి: "మేన్" పార్లమెంటరీ విధానము పరిశీలించి ఒకరోజు నిశ్చయించవచ్చునేగా స్పీకరు చెప్పవలెను.

రాష్ట్రప్రభుత్వంపై కోర్టు ధిక్కారం కేసు

గోపాలన్ అర్జీకి హైకోర్టు నిరాకరణ

మదరాసు, మార్చి 22: "ఇదివరకు తీర్పులో చేసిన విమర్శన ననుసరించి, యిక ముందట్టి పొరబాటులు జరుగవని ప్రభుత్వంవారన్నందున, యీ విషయమున యింకట్టెట్టి చర్య కైకొన నవసరంలేదు" అని నేడు న్యా॥ సత్యనారాయణరావు, బి. రాఘవరావు గార్లు, ఎ. కె. గోపాలను హైయస్ కోర్టుకు విడిచిపుచ్చుతీర్పు వ్యవహారంలో ప్రభుత్వంవారు తిరిగి అతన్ని అరెస్టు చేయుటను గూర్చియు, నేడితను ప్రధానమంత్రి, డిప్టీ సెక్రటరీ, పోలీసు అసిస్టెంటు కమిషనరులపై కోర్టు ధిక్కారం నేరం మోపుచు దాఖలుచేసిన పిటిషనుపైని తీర్పు చెప్పిరి.

గోపాలనుతనవర్జీపై స్వయంగావాదించుచు వకీలు ఎం. కె. వెంకటరామను తాను మరికొందరు యీ కోర్టులోనే దాఖలుచేసినపుడు ధిక్కారంకేసులో, కోర్టువారు తీర్పుజెప్పి, ధిక్కారం జరిగినట్లు నిర్ణయించి, ప్రచురణశాఖ డైరెక్టరును శిక్షించినపుడు, "ప్రభుత్వంవారు తిరిగి యిట్టి అపరాధం చేసినచో చులకన విడవము" అని నుడివియున్నారు. కనుక యీ సారి హెచ్చరికచేసి విడువక శిక్షించాలని కోరిరి.

న్యా॥ పి. సత్య: ఇంకోసారి ప్రభుత్వాన్ని హెచ్చరించి విడిచినచో ప్రమాదంలేదు.

గోపాలను: మీరే అట్లు భావించిన నే నేమనగలను. కోర్టు గౌరవము కాపాడుటకే నే నీ అర్జీ దాఖలు చేసితిని.

కుట్టి కృష్ణమీనను క్షమాపణ

మాజీ అడ్వొకేటుజనరలు కుట్టికృష్ణమీనను గారు, తీర్పు కాగానే, ఒక ప్రకటన గావించిరి. దానుకే తాను కోర్టులో గావించిన ప్రకటనలో కొన్ని మాటలు న్యాయమూ

పసిఫిక్కురాజ్యాల సమష్టి రక్షణ ఒడంబడిక

అమెరికా విదేశాంగకార్యదర్శి ప్రకటన

వాషింగ్‌టన్, మార్చి 21: పసిఫిక్కు రాజ్యాల సమష్టిరక్షణ ఒడంబడిక విషయమై యిరువురి ప్రాముఖ్యతనువిషయమై ఆలోచనలో ఉన్నదని అమెరికా విదేశాంగకార్యదర్శియగు డీన్ అచిసన్ నేడు పత్రికాప్రతినిధులు సమావేశములో మాట్లాడుచు చెప్పెను. దూరప్రాచ్య దేశాలలో అమెరికా ప్రెసిడెంటు తిరుగు సాంతిరాయబారిగా పర్యటన చేసిన జాన్‌ఫాస్టర్ డెల్లెస్ గారు యీ విషయమై యిటీవల చెప్పినవిషయములకంటె నే నెక్కువ ఏమీ చెప్పజాలను.

పసిఫిక్కు రాజ్యాల సమష్టిరక్షణ ఒడంబడిక విషయమై యిరువురి దేశాలతో చర్చించబడినది.

కొరియాలో సమితిసేనలు 38 అక్షాంశరేఖను దాటిపోవునా అనే విషయమై ఇదివరలో నేను చెప్పినదానికంటె ఎక్కువ ఏమీ చెప్పజాలను. కొరియాయుద్ధంలో పాల్గొన్న అయిక్యరాజ్య సమితిరాజ్యాలతో యీ విషయమై సంప్రదింపులు జరుగుచున్నవి. 38 వ అక్షాంశరేఖను సమితిసేనలు ఇదివరకొకమారు దాటియుండెను. కనుక, అక్షాంశరేఖనుదాటుటకై సమితిసేనలకు తిరిగి అనుమతినీయవలసిన అగత్యము లేదు.

భారతప్రభుత్వ పౌర రక్షణ చర్యలు

న్యూఢిల్లీ, మార్చి 21: పౌర రక్షణమునకు అగ్నిమాపకము ప్రధానాంగము. ఈ కారణముచేత నిప్పు చల్లార్పుపద్ధతులను నేర్పు కేంద్రసంస్థ నొకదానిని స్థాపింప భారత ప్రభుత్వమువారు నిశ్చయించి యున్నారు. ఈ సంస్థలో కేంద్రప్రభుత్వము క్రిందనుండు సివిల్, మిలిటరీ ఉద్యోగీయులకు, రాష్ట్రీయ ప్రభుత్వములనుండి వచ్చు సివిల్, మిలిటరీ ఉద్యోగీయులకు, పారిశ్రామిక సంస్థల ఉద్యోగీయులకు శిక్షణ యిత్తు అగ్నిమాపక పద్ధతులను నేర్పెదరు. ప్రస్తుతము భారతదేశములో గ్రామసదనిన పౌరరక్షణ చర్యలను గూర్చి ప్రభుత్వమువారు పరిశీలించి ఈ సంస్థను స్థాపింప నిశ్చయించిరి. ఇట్టి శిక్షణ మొదలగు సంస్థ యిప్పుడు భారతదేశములో లేదు ఈ సంస్థ పాఠ్యక్రమము, మున్నగు వివరములను తయారుచేయుటకు ప్రభుత్వము వారొక ప్రతినిధులసంఘము నేర్పరచి యుండిరి ఈ సంఘము నివేదిక నందెను. ఈ నివేదికను ప్రభుత్వమువారు పరిశీలించుచున్నారు ఈ సంస్థను యెచ్చట స్థాపించవలెను? అను విషయమై నిర్ణయము జరిగిన తరువాత ఈ సంస్థ ప్రారంభింప బడునని అనుకొనుచున్నారు.

బనగానపల్లికి చౌకడిపోలు

[illegible] వి జ్ఞప్తి

[illegible] 22: [illegible] వెంకటేశ్వరరావు ఎం. ఎల్. [illegible] గారు యీ [illegible] ఖామంత్రి శ్రీయుత్ బిట్టిరి [illegible] కలుసుకొని బనగానపల్లి తాలూ[illegible] కామపీడిత ప్రాంతములలో వెంటనే ఆహారధాన్యపు చౌకడిపోలను స్థాపించవలయునని కోరుచూ ఒకనివేదికను సమర్పించిరి.

ఈసంవత్సరముసకాలములో వర్షములేనిదానివల్ల బనగానపల్లి తాలూకాలో ఆహార పదార్థముల పంట బాగా దెబ్బతినిన దనియు, దాదాపు 20 గ్రామములలో పంటలు పూర్తిగా చెడిపోయినదానివల్ల భూమిశిస్తు వసూళ్లు నిలుపుదల చేయబడినవి. ఈ గ్రామములనుంచి సామాన్యప్రజలు పనులులేక యితరచోట్లకు వెళ్ళిపోయినారనియు, తిండి గింజలకు కరువై ప్రజలు చాలా కష్టపడుచున్నారనియు, ఆహారధాన్యముల ధరలు పెరిగిపోవుచున్నవనియు కావున వెంటనే యీ గ్రామములలో ధాన్యపు చౌకడిపోలను స్థాపించి ధాన్యమును వెంటనే సరఫరా చేయించవలయుననియు తమ నివేదికలో కోరిరి

సవరణ

కైకలూరు పంచాయితి బోర్డు.

ఆంధ్ర దినపత్రికలో 20-3-1951 తేదిన 4-వ పేజీ 1-వ కాలములో ప్రచురింపబడిన కైకలూరు పంచాయితి బోర్డు ప్రకటనయందు, పంతలలోని ఫీజులనువసూలు చేసుకొను లీజు హక్కుల వేలం తేదీ "24-3-1951-వ తేదీ శనివారం" అనుటకు బదులు, "24-3-1951 శుక్రవారం" అని తప్పు పడినది సదరు సవరణను పాఠకులు గమనింపగోరుచున్నాము.

వ్యాధిగ్రస్తులు గమనించండి!

కలకత్తాలోని డాక్టర్ రాయ్‌గారు యిపుడు మద్రాసు. 151 మౌంట్‌రోడ్డు నందలి నం. 20 పాతప్రెస్వర్ బిల్డింగ్సులో మకాంచేసి యున్నారు. వారు త్వరలోనే తన కలకత్తా వైద్యశాలను యిచట స్థాపింప బోవుచున్నారు. అది యిపుడు సిద్ధముచేయ బడుచున్నది. రాతపుష్టి లోపము. బలహీనత, గర్భాశయవ్యాధులు రక్తపోటు. అకాల వృద్ధాప్యము. తనువువ్యాధి. బహిష్టు జబ్బులు, వంశాన విగ్రహము. నరములబలహీనత, పాండురోగము మున్నగు సందర్భములలో పై విలాసమున వారి తో సంప్రదించవచ్చును.

వేళలు ఉ. 10 గం.ల నుండి మ. 1 గం. వరకు సా. 5. గం.ల నుండి రా. 8 గం.ల వరకు ఆదివారము ఉ. 10. గం.ల నుండి మ. 1 గం. వరకు మాత్రమే చికిత్సలు అతి రహస్యముగా వుంచబడును. జవాబుకు పోస్టేజీ పంపవలెను. 8 రోజులలో హఠాత్తుగా వ్యాధి కుదుర్చబడును. ఆధునిక శాస్త్రపద్ధతులవలన 8 రోజులలో వ్యాధికుదుర్చబడునని శాస్త్రము రుజువుపరచియున్నది

Manager

మద్రాసురాష్ట్రంలో జమీందారీ శాసనం అమలు

పరిశీలనకు వెంకట్రావుగారి ఆగమనం

చెన్నపట్నం, మార్చి 22: నేడు ఢిల్లీ నుంచి విమానంలో వచ్చిన అ. భా. కాం. కార్యదర్శి కళా వెంకట్రావుగారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచూ తాము చెన్నరాష్ట్రంలో జరిగిన జమీందారీ శాసన అమలు పరికీలనకు వచ్చితిమనియు నాల్గురోజులు ఉండి వెళ్లెదమనియు చెప్పిరి. పాట్నా హైకోర్టువారు బీహారు జమీందారీబిల్లు సందర్భమున ఇచ్చిన తీర్పువలన కొత్త పరిస్థితి ఏర్పడినదనియు, పర్మిట్లు కమిషనరీపరిస్థితిని పరిశీలించిన తర్వాతనే సవరణను తెచ్చెదమని నెహ్రూ ప్రకటించినారనియు, చెన్నరాష్ట్రం ఒక్కచోటనే బిల్లు అమలులోనికి వచ్చినదనియు, దీనినికూడా కోర్టులో ఆక్షేపణలు ఉన్నవనియు, శాసన అమలును పరిశీలించగలమనియు రెవిన్యూమంత్రి గారితో చర్చింతుమనియు చెప్పిరి.

అధ్యక్ష ఎన్నిక

వెంకట్రావుగారి ప్రకటన

చెన్నపట్నం, మార్చి 22: ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షపదవి ఎన్నికకు పూర్వం జరిగే సామాన్య సమావేశంలో అధికఓట్లు వచ్చిన వారికి ఇవ్వవలెననియు, ఆయా అభ్యర్థులకు వచ్చిన ఓట్ల నిష్పత్తిలో కార్యవర్గ స్థానములు ఏర్పాటు చేసుకోవచ్చుననియు, అ. భా. కాంగ్రెసు కార్యదర్శి నేడు పత్రికా ప్రతినిధులు అడుగగా చెప్పిరి.

రంగాగారికి సమాధానం

పర్మిట్లు, లైసెన్సులగూర్చి రంగాగారి ఆరోపణనుగూర్చి అడుగగా వెంకట్రావు గారు ఇటులచెప్పిరి: రంగాగారి భయం నిర్హేతుకమైనది. రంగాగారు పర్మిటు మంత్రి వర్గ పక్షంవారు ఎవ్వరికిచ్చినారో ఒక్క సందర్భము చూపించిన ప్రయివేటుగాని లేక బహిరంగ విచారణకుగాని నేను సిద్ధమని తెలుపుచున్నాను."

వెంకట్రావుగారి ప్రతిపాదన: విశ్వనాథంగారి విమర్శ

తెన్నేటి విశ్వనాథంగారు వెంకట్రావు గారు చెప్పినదానిపై ఆంధ్రపత్రిక ప్రతినిధికి ఇటుల తెలిపిరి:

"వెంకట్రావుగారు చేసిన సూచనవల్ల ప్రత్యేక ప్రయోజనం ఏమీ ఉండదు. ఆ ప్రకారమైతే పోటీకి జరిగే సన్నాహాలు జరగవలసి ఉండును. ప్రాథమిక ఎన్నికకు అసలు ఎన్నికకుమధ్య ఎందరో సభ్యులు దోలాయమాన అవస్థలో ఉండగలరు. ఎన్నిక లేకుండా రాజీకి మార్గమేమైనా ఉన్నదేమో విచారించవలెను. వెంకట్రావుగారు చెప్పినది ఎన్నిక విధానంగా ఉన్నదిగాని రాజీ పద్ధతిగా లేదు. ప్రధానమైన వారందరినీ సంప్రదించి రాజీ ఏర్పాటుచేయడమే దేశానికంతకూ శ్రేయకరం."

ఆయావర్గాల సమాలోచనలు

చెన్నపట్నం, మార్చి 22: ఎన్నికల సన్నాహాలముందు ఆయా వర్గాలవారు ఇష్టాగోష్ఠి సమాలోచనలు జరుపుకొనుచున్నారు. నిన్న రాత్రి ప్రకాశంగారితో కోటిరెడ్డి దంపతులు, లింగరాజు, విశ్వనాథం మున్నగువారు సమాలోచనలు జరిపిరి.

రంగాగారు లచ్చన్న కొమ్మారెడ్డి అల్లూరి బాపినీడు, శంకరరెడ్డి, బొప్పన హనుమంతరావు మున్నగువారితో సంప్రదింపులు జరుపుకొనుచున్నారు.

కళా వెంకట్రావుగారితో నీలం సంజీవరెడ్డి, కల్లూరి చంద్రమౌళి, గోపాలరెడ్డి, సీతారామరెడ్డి, తాతాచారి, నాదమునిరెడ్డి, గోపాల కృష్ణశాస్త్రి, మంతెన వెంకట్రాజు, కల్లూరి సుబ్బారావు, పనుమర్తి వీరభద్రస్వామి, అల్లూరి సత్యనారాయణ రాజు మున్నగువారు, సంప్రదింపులు జరిపిరి.

కాకానివారి యత్నాలు

రాజీనిగూర్చి కాకాని వెంకటరత్నంగారు గోపాలరెడ్డి, చంద్రమౌళి గారలతో సంప్రదింపులు జరిపిరి. కాకానివారి శాంతి ప్రతిపాదనను గూర్చి వెంకట్రావుగారిని ఆంధ్ర పత్రిక ప్రతినిధి అడుగగా దానిని తాము పరిశీలించలేదనియు, పరిశీలించిన గాని ఏమీ చెప్పలేమనియు చెప్పిరి. రంగా, ప్రకాశం, వెంకట్రావుగారలు సమావేశమై రాజీని సాధించవలెనని వారి సూచన అయి ఉన్నదనగా గౌరవప్రదమూ, తృప్తికరము, సహేతుకమూ అయిన ఏరాజీకిగాని తాము ఎప్పుడూ సిద్ధమేనని వెంకట్రావుగారు చెప్పిరి.

గుంటూరు దావా వాయిదా

చెన్నపట్నం, మార్చి 21: గుంటూరు కాంగ్రెస్ ఎన్నికల తగాదా మార్చి 26 తేదీ వాయిదా పడినదని తెలియుచున్నది.

రాష్ట్ర కాంగ్రెస్ సభ్యుడు

చెన్నపట్నం, మార్చి 22: రాష్ట్ర కాంగ్రెసు సభ్యులుగా చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద్ మూర్తిరాజుగారు (తాడేపల్లిగూడెం) ఎన్నికైనట్లు అ. భా. కాం. సంఘమునకు వార్త వచ్చినటుల తెలియుచున్నది.

జమీందారీ రద్దు విచారణ సంఘ పర్యటన కార్యక్రమం

విజయనగరం, మార్చి 18: జమీందారీ రద్దు విచారణ సంఘం (ఎస్టేట్స్ ఎబాలిషన్ ట్రిబ్యూనల్) ఏప్రిల్ నెలలో, యీదిగువ పట్టణాలలో పర్యటన గావించునని, సదరు సంఘ అధ్యక్షులు ఇ. కృష్ణమూర్తిగారు తెలుపుచున్నారు.

ఏప్రిల్ 2-4 తేదీలు నెల్లూరు 10-13 శ్రీ. శ్రీకాకుళం, 23 తేదీ కడప, తేదీ 25-26 చిత్తూరు 28 సేలం.

విమాన ప్రమాదంలో 29 మంది దుర్మరణం

బొగోటా (కొలంబియా), మార్చి 21: నేడు ఉత్తర కొలంబియాలోఉన్న జొలివార్ పట్టణానికి వెడుతున్న రవాణావిమానం ఒకటి కూలిపోవటంవల్ల దానిలోఉన్న 29 మంది వ్యక్తులూ మరణించారు.

పశ్చిమ యూరోపు సమష్టి రక్షణ

మాంట్‌గోమెరీ నియామకం

ప్యారిసు, మార్చి 20: పశ్చిమ యూరోపు ఖండ రాజ్యాల సమష్టి రక్షణకై నిర్మయింపబడిన పైన్యమున కంతటికిని సర్వసేనాపతియైన జనరలు అయిసెన్ హోవరు తనకు సహాయ సేనాపతిగా ఫీల్డుమార్షలు మాంట్‌గోమరీని నియమించవలసినదని నేడు ప్రకటించెను. అయిసెన్ హోవరుగారి ఆధిపత్యముక్రింద ఉండబడే సేనలను తర్ఫీయతు చేసి, ఆ సేనలకు కావలసిన సాధన సామగ్రిని అంతా సమకూర్చి ఆయా త్తమచేయుట మాంటుగోమెరీ సనియైయున్నది.

విమానదళముల విషయములో అయిసెన్ హోవరుకు సహాయ సేనాపతిగా ఎయిర్ చీఫ్ మార్షలు సర్ హ్యూ సాంచెర్సుగారు నియమింపబడిరి. ప్రస్తుతము పశ్చిమ యూరోపులో విమానదళములకు వీరు సేనాపతిగా ఉన్నారు.

మధ్య యూరోపులోని మిత్రరాజ్యాల మెట్టసేనల కన్నింటికి జనరలు ఆలోచ్నెస్ జాయిన్‌గారు సేనాధిపతిగా నియమింపబడిరి. వీరు ఫ్రెంచిసేనలకు ఇనస్పెక్టరు జనరలుగా కూడా వ్యవహరిస్తూ ఉంటారు. ఫ్రెంచి మొరాకోలో రెసిడెంటు జనరలుగా వీరిప్పుడున్నారు. కొని, అయిసెన్ హోవరుకు సహాయ సేనాపతిగా అధికారమును వారు ఏ తేదీనుండి వహించెదరో ఆ తేదీనుండి వారు ఫ్రెంచి మొరాకోలోని రెసిడెంటు జనరలు పదవిని విరమిస్తారు.

మధ్య యూరోపులోని మిత్రమండలి విమాన దళాలకు సేనాధిపతిగా లెఫ్టినెంటు జనరలు లారిస్ నార్‌స్టాడ్ నియమింపబడెను. వీరు 1950 అక్టోబరునుండియు యూరోపులోని అమెరికను విమానదళములకు సేనాధిపతిగా ఉంటున్నారు.

అడ్మిరలు సెర్ పాట్రికు బ్రాండ్‌గారు బ్రిటిష్ నౌకాదళములో దూరప్రాచ్య నౌకాదళ స్థానమునందు సేనాధిపతిగా ఉంటున్నారు. వీరిప్పుడు ఉత్తర యూరోపు ప్రాంతములో అయిసెన్ హోవరుయొక్క ప్రతినిధిగా అచట సేనాధిపతిగా నియమింపబడిరి. వీరు మిత్రమండలి నౌకాదళములకు సేనాధిపతిగా కూడా పని చేస్తారు.

జనరలు లారిస్ నోర్‌స్టాడ్ (వయస్సు 44)—వీరు జనరలు అయిసెన్‌హోవరుగారికి సరాసరి జవాబుదారులై వ్యవహరిస్తారు. ఆయా మిత్రరాజ్య దేశాలసేనల సహాయ సహకారమును మధ్య యూరోపులో చేకూర్చుటయును, మధ్య యూరోపులో విమాన బలాధిక్యమును నిర్వహించుటయును వీరి కర్తవ్యమై యున్నది.

అడ్మిరలు జాన్ జార్డ్ గారు రైను ప్రాంత నౌకామార్గములకు పహరా యిస్తూవుండవలెను. మధ్యయూరోపు లోని కోస్తాప్రాంతములందు చేయవలసిన నౌకాదళ రక్షణలకన్నింటికి ఆయా రాజ్యాల ప్రభుత్వముల తోడ్పాటును సంపాదించుటవీరి బాధ్యతయై యున్నది.

బంగారునాణెముల మోసం

మదరాసు, మార్చి 21: డి. విం సెంటు ఎ. వీరబాహు, ఎం. శంకరు అనువారలపై బంగారునాణెములు అమ్ముతామని చెప్పి మోసంచేసి దోచుకొనే కుట్రకేసులో ప్రధాన మేజస్ట్రేటు గారు నేడు సురాజములకంపెనీకి చెందిన ప్రవీను మెహతాగారి సాక్ష్యమును విచారించిరి. ఈ తను యిట్లు తెలిపెను. 20-9-50 తేది ఆర్. కె. రెడ్డి అనువాడు తనకొకపరను తెచ్చి కొంటావా అనిఅడుగ, నేను దానిని పరిశోధించి, రూ 63 విలువచేయునని తెలుసుకొని అంతకు కొంటానని చెప్పితిని. మరునాడు రెడ్డి రాజగోపాలు అనువారలిద్దరు నన్ను సాతూరు లాడ్జికి గొంపోయి విం సెంటుగారిని చూపిరి. విం సెంటు నాణెములు అచట లేవనెను. నాకంపెనీకి తెచ్చి అమ్మనన్నెను. మరునాడు అజాంత హోటలు రోడ్ వద్ద విం సెంటు, రెడ్డి, రాజగోపాలు కలిసిరి. కీల్పాకులో శివగంగరాజా ఇంటియందు విక్రయించుటకు విం సెంటు అంగీకరించి సా 4 గం అచటికి వస్తానని చెప్పెను. మరలిపోతూ వుండగ, త్రోవలో విం సెంటు నెహ్రూ పార్కులో నే వ్యాపారం జరుపుదామనెను. పార్కులో వ్యవహారం జరుగదని నేచెప్పగ, చివరకు శివగంగ మందిరమునకు రానంగీకరించెను. సాయంకాలం అచట నేను, మా అన్న, రెడ్డి, రాజగోపాలను చేరగ, విం సెంటుబస్సు దిగి తెచ్చేరాయని అడిగి, కాసులేవని యడుగ కారులోఉన్నాయని, రాజగోపాలుని పంపెను. తాను బయటకువచ్చి డ్రయివరుకి సంజ్ఞ చేసివచ్చెను. డ్రయివరు ప్రక్కన తెల్లచొక్కాతో వీరబాహు 2 వ ముద్దాయి నిలచియుండెను. విం సెంటు లోనికివచ్చి డబ్బు లెక్కపెట్టసాగెను. రూ. 32000 తెచ్చియుంటిమి. తెల్లచొక్కావాని చూడగానే విం సెంటు యించుక సందేహపడినట్లగుపడెను.

ప్రవీన్ మెహతా సాక్ష్యం పూర్తికాలేదు.

డిటెన్యూల విడుదల

కమ్యూనిస్టు పార్టీతో సంబంధం తెంచుకున్నామని వ్రాసి యిచ్చినందున దాసరి వెంకటేశ్వరరావు, మల్లంపాటి కోటయ్య (కృష్ణజిల్లా) డిటెన్యూలను 2 నెలలవరకు ప్రభుత్వంవారు విడుదల చేసిరి.

పంచాయతీ బోర్డులు

తెనాలి తాలూకాలో జంపని పంచాయతీ బోర్డును రద్దుచేసి, తిరిగి జూను 1 లోగా కొత్తబోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వారు ఉత్తరువు చేసిరి.

నెల్లూరు జిల్లాలో అన్నారెడ్డి పాలెం పంచాయతీ బోర్డును ఏడాదివరకు ప్రభుత్వం వారు రద్దుచేసిరి.

చక్కెర ధర

మార్చి 18 నుండి అన్ని రకాల చక్కెర ఖరీదు వ్యాపారస్తులకు ఇంపీరియలు సుంకము రూ 35-2-0 చొ॥న విడుదల చేయబడునని డిసిలు సప్లయిషు కమిషనరు ప్రకటించిరి.

సుంకాల సవరణబిల్లు

పార్లమెంటు చర్చ

న్యూఢిల్లీ, మార్చి 21: కేంద్ర శాసనసభ ఈ వేళ భారతీయసుంకాల సవరణబిల్లును సూత్రప్రాయంగా ఆమోదించి, తర్వాతి క్లాజువారీ చర్చకు దిగింది. ఈ సుంకాల విషయంలో చట్టాలుచేసే అధికారాన్ని పార్లమెంటు సభలోనుంచి ప్రభుత్వం ఆర్థికసంఘం యుక్తంగాలేదన్ని విమర్శకు సమాధాన మిస్తూ రక్షణసుంకాలు ఏవి ఎప్పుడు విధించాలన్నా, పార్లమెంటులో సుంకు అనియమైన బిల్లు ప్రవేశపెట్టి సభవారి అనుమతి పొందాలనే పెట్టియిలే, దానివల్ల అనవసరమైన కాలహరణం జరిగి లిద్వారా బిల్లుయొక్క ఉద్దేశ్యమే విఫలమై పోగలదని హరికృష్ణ మేహతాగారు అన్నారు. పట్టుపరిశ్రమ మనకుటీర పరిశ్రమలలోకల్లా అగ్రగణ్యమైనదనీ, దీనికి యిప్పుడేకొదువ ఎల్లకాలం రక్షణ యిచ్చినా యివ్వవచ్చునని, ఆయన ఉద్ఘాటించారు.

జెనీవా వాణిజ్య ఒడంబడికమీద వచ్చిన విమర్శలకు సహాయమంత్రి డి.పి. కర్తార్ గారు సమాధానమిస్తూ, ప్రపంచం అంతా అల్లకల్లోలంగా వున్న ఈ అసాధారణ పరిస్థితుల్లో ఈ ఒడంబడిక తగినంతగా ఫలప్రదం కాకపోవడంలో ఆశ్చర్యంలేదనీ, కాని నేటి పరిస్థితులనే ప్రామాణ్యంగా భావించి, యీ ప్రమాణంతో ఒడంబడిక విలువను కొలవడం భావ్యంకాదనీ అన్నారు. "భారతప్రభుత్వం తన పరిశ్రమలను అభివృద్ధి చేసుకోడానికి ప్రయత్నిస్తున్నది; మన వస్తువులకు విదేశాలలో మార్కెట్లు ఏర్పడాలి; కనక సుంకాల తగ్గింపు మనకు కాలక్రమాన్ని లాభదాయకం కాకపోదు".

బ్రిటిషు ప్రభుత్వంతో ఇతర దేశాలతో మోస్తరుగా సుంకాల విషయమై ద్విపక్ష ఒడంబడిక చేసుకోడానికి భారతప్రభుత్వం రాయబారాలు ఆరంభించిందా అని డెప్యూటీ స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగారు ప్రశ్నించారు.

సామ్రాజ్య దేశాలు తమలో తాము అవలంబిస్తున్న ప్రత్యేక సుంకాల పద్ధతిని తగినవిధంగా సవరింపించాలని టారిఫ్ బోర్డువారు సూచించారనీ, ప్రభుత్వం ఈ విషయంలో ఏంచేయ దలచిందనీ కూడా ఆయన ప్రశ్నించారు.

తర్వాత అరుణచంద్ర గుహగారు (పశ్చిమ బెంగాలు) మట్లాడుతూ స్వాతంత్ర్యంవచ్చిన తర్వాతకూడా భారతప్రభుత్వం ఇండియా బ్రిటన్‌ల వాణిజ్య ఒడంబడికను మార్పించలేకపోవడం శోచనీయం అన్నారు.

సి. సుబ్రహ్మణ్యంగారు (మద్రాసు) మాట్లాడుతూ, "బ్రిటిష్ బలసరాజ్య విధానాన్ని పైకి గర్జిస్తున్నా భారతప్రభుత్వం క్రియలో దానిని ప్రతిఘటించడానికి ఏమీ ప్రయత్నించడం లేదని" విమర్శించారు.

అధికాహారోత్పత్తి పథకం

మున్షీ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 21: అధికాహారోత్పత్తి కార్యక్రమంలో కొన్ని మార్పులు చేయబడినాయని 1951 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి, ఈ మార్పులను అనుసరించి, ఆ కార్యక్రమం కొనసాగుతుందని ఆహార మంత్రి శ్రీ మున్షీగారు నేడు పార్లమెంటులో చెప్పడిచేశారు.

ఈ మార్పులను అనుసరించి దేశం అంతా ఈ పద్ధతిని అమలు జరపడానికి గాను అనువుగా ప్రాంతాలుగా భాగించబడింది. ఈ ప్రాంతాలకు ఒక్కొక్క ఉత్పత్తి కమిషనరు నియమితు డౌతాడు. వీరు రాష్ట్రాలకు, ఈ కార్యక్రమానికి సన్నిహిత సంబంధాన్ని పెంపొందిస్తూ, అజ్మాయిషీ చేస్తు వుంటారు.

తాను అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి ఈ అధికాహారోత్పత్తి కార్యక్రమాలను నీటి వసరు బాగా వుండి, సారవంతములైన ప్రదేశాలలో తీవ్రంగా అమలు జరపడం అవసరమని భావించినట్లు ఆయన నేడు చెప్పడి చేసారు. కొత్త నేలలను సాగులోకి తీసుకురావడం, గొట్టపు బావులను నిర్మించడం నేలలను అభివృద్ధిలోకి తీసుకురావడం మొదలైన కార్యక్రమాలకు ప్రాథమిక స్థానం ఇస్తున్నట్లుగూడా శ్రీ మున్షీ విశదం చేసారు.

50 వేల టన్నుల సయాం నూకలు

న్యూఢిల్లీ, మార్చి 21: భారత దేశములోనికి నూకలు దిగుమతిచేయు ఉద్దేశ్యము ప్రభుత్వము వారికి కలదని, తాయ్‌లాండు నుండి 50 వేల టన్నుల నూకలను దిగుమతి చేయు భారత ప్రభుత్వమువారు సంకల్పించుచుండిరని పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానమొసంగుచు ఆహారశాఖమంత్రి శ్రీ మున్షీగారు చెప్పిరి. నూకలు, బియ్యము కొనవలసినదని ప్రపంచమంతటినుండి ప్రయివేటు వ్యక్తుల నుండి ప్రభుత్వము వారికి సూచనలు వచ్చినవని శ్రీ మున్షీగారు చెప్పిరి.

ఏంగారు పురపాలక సంఘ వ్యవహారాలు

అధ్యక్ష, ఉపాధ్యక్షులపై అవిశ్వాస తీర్మానప్రయత్నం

ఏలూరు, మార్చి 22: ఈ పురపాలకసంఘ అధ్యక్షుడు ఎస్. బ్రహ్మయ్యగారిపై జిల్లా మునిసిపాలిటీస్ ఆక్టు 40 (2) (ఎ) సెక్షన్ క్రింద విశ్వాసరాహిత్య తీర్మానమును ప్రతిపాదించుటకుగాను ప్రత్యేక సమావేశమును ఏర్పాటుచేయమని కోరుచూ 20 మంది పురపాలకసభ్యులు స్థానిక రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ గారికి విజ్ఞప్తిపంపిరి. అధికారి ఇందుకు గాను ఏప్రిల్ 19 మధ్యాహ్నం 2 గంటలకు సమావేశజరుపుటకు నిర్ణయించిరి.

ఇదే విధముగా 19 మంది కౌన్సిలర్లు ఉపాధ్యక్షుడిపైన డి. రాజశేఖర రావుగారిపై కూడా విశ్వాసరాహిత్యమును ప్రకటించుటకు సమావేశముజరిపించమని ఆర్. డి. ఒ. గారికి తమ సంతకములతో విజ్ఞప్తిసంపిరి. ఇందుకు అదే ఏప్రిల్ 19-వ సాయంకాలం 4 గంటలకు సమావేశము జరుగవలసినని అధికారిగారు నిర్ణయించిరి.

కాశ్మీర్ సమస్య: ఇండియాపై వత్తిడి

(1-వ పేజీ తరువాయి)

గు ఎవరితో చేరేదీ ఎప్పుడో తేలిపోయినదని ఇప్పుడు జరగవలసినదల్లా కాశ్మీరు ప్రజలు ఆ చేరికను నిర్భయపరచటమేనని, ఆయన భావిస్తున్నట్లు కనిపిస్తున్నది. కాని ఈ అభిప్రాయం సమితి సూత్రాలకే పూర్తి విరుద్ధంగా ఉన్నట్లు మా ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నది. అయితే భారతి ప్రతినిధి ప్రసంగాలకు అపార్థాలను కల్పించటం కానీ, భారతి ప్రభుత్వం తన వాగ్దానాలను ఉల్లంఘిస్తున్నదని చెప్పటం కానీ మా ఉద్దేశంకాదు. కాని పైన చెప్పిన అభిప్రాయాన్ని రాజ్యాంగ పరిషత్తును స్థాపించాలన్న సంకల్పంతో జత చేసి చూస్తే మండలితో అంగీకరించిన సూత్రాల నుపరించి జనవాక్యం జరపటానికి ఇండియా సిద్ధంగా ఉన్నదన్న విషయమై సందేహం కలక్క మానదు.

అందువల్ల, స్వేచ్ఛగా జరిగే జనవాక్యం ద్వారానే కాశ్మీరు ఎందులో జేరేదీ నిర్ణయించ బడుతుందని భారతి ప్రతినిధి హామీ ఇవ్వటం అవసరం. ప్రత్యర్థుల యుద్ధ నినాదాలు ఆగిపోయి, సమితి సూత్రాలను అనుసరించి శాంతిలో వివాదం పరిష్కారం కావటమే మండలి కోరుతున్నది. కొత్త తీర్మానాన్ని ఆమోదిస్తే ఇది సానుకూలం అవుతుంది.

అనంతరం అమెరికన్ ప్రతినిధి ఎన్నెస్టు గ్రాస్ మాట్లాడుతూ జబ్ అభిప్రాయాలను బలపరిచారు.

"సమితి అధ్వర్యాన స్వేచ్ఛగా జరిగే జనవాక్యం ద్వారానే కాశ్మీరు భవిష్యత్తు నిర్ణయం కావాలని భద్రతా మండలి మొదటి నుంచీ అభిప్రాయ పడుతున్నది. రాజ్యాంగ పరిషత్తు స్థాపన మొదలయిన వివిధ విషయాలలోనూ, తుదినిర్ణయం సమితి అధ్వర్యాన జరిగేజన వాక్యంలోనే జరగాలన్న అంశాన్ని మండలి దృఢంగా ఉద్ఘాటించాలి." అని ఆయన స్పష్ట పరిచారు.

చర్చ 29 కి వాయిదా పడ్డది.

పరిష్కర్తృత్వానికి ఇండియా నిరాకరించిన కారణం

లేక్‌సక్సెస్, మార్చి 21: ఆంగ్లో-అమెరికన్, ప్రతినిధులు కాశ్మీర్ సమస్యమీద ప్రతిపాదించిన కొత్త తీర్మానం పనకటి విషయాల ప్రస్తావనను వదులు కొనటం ముఖ్యవిషయమని పి. టి. ఐ. విలేఖరి తెలియజేస్తున్నాడు. జనవాక్యానికి ముందు జరపవలసిన సైన్యోద్వాసన విషయమై వచ్చిన విభేదాలమీదనే ఈతీర్మానం శ్రద్ధ వహిస్తున్నది. అంటే లోగడ అంగీకరించబడ్డ అంశాలకుఅర్థం చెప్పటం, అమలు జరపటం అనే విషయాలమీద పరిష్కర్త తీర్పు చెప్పాలని నిర్దేశిస్తున్న దన్నమాట.

అయితే ఇంతవరకూ ఇండియా పరిష్కర్తృత్వానికి నిరాకరిస్తున్నదంటే దానికి కారణం ఇది—'ఒప్పందల అయిన తీర్మానాలమీద పరిష్కర్తృత్వం ఏర్పాటయితే, ఆ అంశాలను ఏకారణంవల్ల ఇండియా ఆమోదించినదో, ఆకారణాన్నే మార్చటానికి వీలు ఏర్పడగలదు.'

లండన్ భారతీయవర్గాల విమర్శ

లండన్, మార్చి 22: బ్రిటన్, అమెరికాలు కాశ్మీర్ సమస్యమీద ప్రతిపాదించిన కొత్త తీర్మానం వెనకటిదానికన్నా విషయాలను బాగా గుర్తించినట్లు సూచించటం లేదనీ, సమస్యా పరిష్కారానికి వాస్తవిక సమాధానాన్ని చూపించటంలేదనీ లండన్‌లోని భారతీయ వర్గాలు భావిస్తున్నారు. సమస్యను ఇండియా, పాకిస్థాన్‌లే స్వయంగా పరిష్కరించుకొనటమన్నది జరక్కుండా తప్పించటమే పశ్చిమ రాజ్యాల సంకల్పమని, కొత్త తీర్మానాన్ని సమగ్రంగా పరిశీలించకుండానే స్పష్టమవుతున్నదని వారు భావిస్తున్నారు.

"పశ్చిమ రాజ్యాలు యెంత దాచాలని ప్రయత్నించినప్పటికీ, నైసర్గికదృష్ట్యా వారి యుద్ధ వ్యూహానికి కాశ్మీర్ చాల అవసరమని వారు నమ్ముతున్నారనీ, పాకిస్థాన్ ఒక్కటే వారికి ఆశ్రయ మివ్వగలదన్న నమ్మకం వారికి ఉన్నదనీ స్పష్టపడుతున్నది. ఇండియాలో నానాటికీ బలపడుతున్న తటస్థ వైఖరిమీద కాపు పెట్టటం అవసరమని పశ్చిమ రాజ్యాలు అభిప్రాయపడుతున్నట్లుగా కూడా స్పష్టపడుతున్నది" అని వారు భావిస్తున్నారు.

ఈ ఆంగ్లో-అమెరికన్ తీర్మానాన్ని ఇండియా నిరాకరిస్తే, ఇండియాకు ఆహారసహాయం చేయాలన్న ప్రతిపాదనకు అమెరికన్ కాంగ్రెసులో ప్రతిఘటన పెరిగిపోతుందన్న విషయాన్ని ఇండియా గమనించవలసి ఉంటుందని బాధ్యతగల వర్గాలు ఇక్కడ సూచిస్తున్నారు. (యు. పి. ఐ.)

పాకిస్థాన్ మౌనం

కరాచీ, మార్చి 22: అమెరికా, బ్రిటన్‌లు నిన్న భద్రతామండలికి కాశ్మీర్ సమస్యపై సమర్పించిన కొత్త తీర్మానంమీద ఇక్కడ అధికారవర్గాలు మౌనంగా ఉన్నారు. గురువారంనాడు భద్రతామండలి దీనిమీద చర్చ జరిపేటప్పుడు పాక్ ప్రభుత్వం దీని

దక్షిణాఫ్రికాలోని రంగుజాతుల ఓటర్లు

మార్కెట్ బర్గు (నేటాల్), మార్చి 20: సాధారణ ఓటర్ల పట్టికనుండి రంగుజాతుల ఓటర్ల పేర్లు తొలగించడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లుకు ప్రతికూలంగా ఉన్నట్లు నేటాల్ రాష్ట్ర శాసనసభ్యుడొకరు ప్రకటించింది.

ఈసందర్భంలో 1909 దక్షిణాఫ్రికా చట్టాన్నే అనుసరిస్తున్నట్లు సూచించే తీర్మానాన్ని రాష్ట్ర శాసనసభ ఆమోదించింది.

చూడండి. † చదవండి.

నేను దేవుని ప్రేమించుచున్నానా? ఏలాగు తెలుసును? తన సహోదరుని ప్రేమించువాడు వెలుగులో నున్నాడు (1 యోహాను 1 : 10) వెలుగులో నుండుట ప్రభువును నమ్ముట, దేవుని ప్రేమించుట, సహోదరుని ప్రేమించుట ఒక్కటే

The Roses, Kotagiri, Nilgiris.

ప్రింటింగ్ మెషినరి అమ్మకము

మద్రాసు 35 వాలర్సురోడ్డు, మౌంట్‌రోడ్డు నందున్న బి. ఎస్. ప్రెస్ (1922 లో స్థాపితము) 26-3-51 తేదీన, పనిచేయుచున్న కంపెనీగా, గుడ్‌విల్ మెషినరి, టైపులు, ఫర్నిచరు వగైరాలతోసహా వేలంలో అమ్మబడును. కావలసిన యెడల కనీసం మూడేండ్లవరకు యిపుడున్న బిల్డింగు అద్దెకుగూడ తీసుకొనవచ్చును. వివరములు పై అడ్రసున సి. ఎస్. 70/50 లో జాయింటురిక్రిడరుగానున్న కె సుందరరాజా, అడ్వకేటుగారి నుండి తెలిసికొనవచ్చును.

నోటీసు

బెల్లారి జిల్లాలో అన్ని ప్రాంతము

లందును ప్రత్తి, దూది, వేరుశెనగ కాయ విత్తనాల వ్యాపారములను గవర్నమెంటు వారి చట్టము ననుసరించి జరుపుటకుగాను బెల్లారి జిల్లా ప్రత్తి, వేరుశెనగ మార్కెటు కమిటీ 16 2-1950 తేదినుండి మదరాసు కమర్షియల్ క్రోప్సు మార్కెట్సు ఆక్టు చట్టమువల్ల బెల్లారిలో స్థాపింపబడినది. పైకనబడిన చట్టపు 5-వ శెక్షను క్రిందట బెల్లారి జిల్లాలో నుండు ప్రత్తి జిన్నింగు మరియు ప్రెస్ ఫ్యాక్టరీ, వేరుశెనగ డికార్టికేటింగు మరియు ఆయిల్ మిల్లు సొంతదారులన్ను మరియు ప్రత్తి దూది వేరుశెనగ మిల్లు సొంతదారులన్ను మరియు ప్రత్తి దూది వేరుశెనగ వ్యాపారస్థులు, అందరున్ను మార్కెటు కమిటీనుంచి 1951-వ సంవత్సరమునకు లైసెన్సున్ను, వ్యాపారము చేయుచారు రిజిస్ట్రేషన్‌లను 1951-వ సం॥ ఏప్రిల్ 15-వ తేదీలోపల పొందవలసినది.

16—4—1951 నుంచి కమిటీ లైసెన్సులు లేక, జిన్నింగు ప్రెస్సింగు డికార్టికేటింగు ఆయిల్ మిల్లు ఫ్యాక్టరీలు నడుపువారు రిజిస్ట్రేషను పొందకుండా వ్యాపారము చేయువారు కమిటీచట్టము రూల్సు లైలాల ప్రకారము ప్రాసిక్యూషన్ శిక్షకుగురి యగుటయే కాక లైసెన్సులు రిజిస్ట్రేషన్‌లు విధింపబడి కమిటీ వారు చేయు జులుమానాకు గురియగునదు రని మనవి. మూలకముగా అందరికి తెలియపరచడమైనది మరిన్ని వ్యాపారస్థులు గాని ఏ రైతుగాని బెల్లారి జిల్లాలో ఏ ప్రదేశము నుంచిగాని లేక యితర జిల్లాలకు రైలు మార్గమున గాని లేక రోడ్డుద్వారా లారీలలోను బండ్లలోను, కమిటీవారు విధించిన శెస్సు మొత్తమును చెల్లించి కమిటీ ఆఫీసునుంచి పర్మిట్లను పొందకుండా రవాణా చేయకూడదు అట్లు పర్మిట్లు లేక రవాణా చేయువారిపై ప్రాసిక్యూషన్ శిక్ష విధించబడును.

(సం) కె. వీరన్న,
శెక్రటరీ, బెల్లారి జిల్లా ప్రత్తి, వేరుశెనగ మార్కెటు కమిటీ.

చంద్రిక
ఔషధయుక్తమైన
సబ్బు
కుదుళ్ళు చర్మవ్యాధులు
తామర
కురుపులు
చుండు
ఎగ్జిమా
మొటిమలు
మొదలగునవి.



సిద్ధవైద్యోక్తమం
ఇరిజ్జాలకుడ

ఆంధ్ర దత్తమండలములకు ఏజంటు:
పి. జి. ఎస్. వాసు,
బో. బా. నం. 519, మద్రాసు 3.

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసి, రాజమండ్రి.

మదరాసు కౌన్సిలులో అదనపుగ్రాంటుల చర్చ

సభ్యుల విమర్శలకు గోపాలరెడ్డిగారి జవాబు

మదరాసు, మార్చి 21: లెజిస్లేటివు కవున్సిల్ ఇవ్వాళ మధ్యాహ్నం 2-30 లకు శ్రీ ఆర్. బి. రామకృష్ణం రాజుగారి అధ్యక్షతను సమావేశమైనప్పుడు ప్రశ్నోత్తరములు అయినతరువాత 1947-48 సం॥ములో మంజూరు అయిన మొత్తములకు మించిన వ్యయమునకు ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డి గారు ప్రతిపాదించిన డిమాండులను ఆమోదించిరి.

తరువాత 1950-51 సం॥పు సప్లిమెంటరీ ఎస్టిమేట్లపై చర్చ జరిగెను. శ్రీ ఆర్. సూర్యనారాయణరావు (బెల్లారి) ప్రసంగించుచు గ్రాంటులు ఇచ్చుటలో ప్రభుత్వము పీనాసిగ వుంటున్నదనిరి. కళాశాలలకు భవన నిర్మాణముల నిమిత్తము అప్పు ఇవ్వవలెను. లయలా కళాశాలకు ఇచ్చినట్లు ఇతర కళాశాలలకు కూడ యుద్ధానంతర నిర్మాణనిధి నుండి ఇవ్వవలెను. కార్పరేషన్‌కు టీచింగ్ గ్రాంటులను నిరాకరించుటలో అర్థము లేదనిరి. ఇండియా ప్రభుత్వమువారి బ్లాక్ గ్రాంటులను మురిగిపోకుండా సకాలములో వినియోగించుకొని వుండవలసినదనిరి.

1947, 48 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వమువారు యుద్ధానంతర ప్రణాళికలకు గాను ఇచ్చెదమన్న మొత్తములో 6 కోట్ల రూపాయలను మన ప్రభుత్వమువారు ఖర్చు చేయలేక పోయినందువల్ల ఈ అరుకోట్లు మనకు దక్కలేదు. ఇందుకు వచ్చిన అభ్యంతరములు గురించి ఇదివరలో గా. ఆర్థికమంత్రిగారు తెలిపియున్నారు. అయినప్పటికి వారి వాదన సంతృప్తికరంగా లేదు. బొగ్గుల వ్యవసాయ కళాశాల నిమిత్తము భూమిని కొనుటకూడా యుద్ధానంతర ప్రణాళికలలో ఒకటి. ఈ పనిని అప్పుడే చేయవలసినది. కాని అట్లు చేయక పోవడం సమర్థనీయం కాదనిరి.

డా॥ లక్ష్మణస్వామి మొదలియార్ మాట్లాడుచు అదనముగ ఎంత ఖర్చు అవుతుందో తెలుపక నామకః రు 100 లు మొత్తము చూపించుట రాజ్యాంగము శెక్షన్ 205 కి విరుద్ధముగ నున్నదనిరి. కొన్నిటికి టిప్పణము వున్నది. కొన్నిటికి అదీ ఇవ్వలేదు. "న్యూసర్వీసు" అంటే ఏమిటో తెలియకున్నది. ఈ పద్ధతి వలన సిబ్బంది మదింపులు సరిగ తయారు చేయరు. ప్రజాసంస్థలకు వి రాళములు ఇచ్చునప్పుడు ప్రభుత్వము మరికొంత శ్రద్ధవహించి జాగ్రత్త వుండుట అవసరమనిరి. పరీక్షులు కొనాగానే పరీక్షా పత్రములను ప్రధానోపాధ్యాయులు విమర్శించుట మంచిపద్ధతి కాదు. అందువలన విద్యార్థులలో చదువు నందు శ్రద్ధ తగ్గిపోతుంది.

డా॥ లక్ష్మణస్వామి మొదలియారుగారు ఈ సంవత్సరము స్కూలుఫైనలు పరీక్షకు రమారమి 75 వేల విద్యార్థులు వచ్చినారనియు, ఇంతమంది పరీక్షా ఫలితములను సకాలములో ప్రకటించుట కష్టము. అందుచేత పరీక్షలో ఉత్తీర్ణులైనవారు కాలేజీలలో చేరుట కష్టము. కాబట్టి పరీక్షా ఫలితములను ముందుగా ప్రకటించు ఏర్పాటులు చేయవలసి యున్నది.

గా. జె. గోపాల రెడ్డి: యస్. యస్. యల్. సి. బోర్డును విభజించమంటారా?

డా. లక్ష్మణస్వామి మొదలియారు: ఏదో ఒక పద్ధతిని పరీక్షా ఫలితాలు ముందుగా ప్రకటించే ఏర్పాటులు చేయవలసి యున్నది. లేనిచో కాలేజీలో చేరే విద్యార్థులు చదువుకొనే రోజులసంఖ్య తగ్గిపోతుందనిరి.

ప్రావిడెంట్ ఫండ్ ఇన్సూరెన్సు స్కీమును ప్రారంభించినందుకు ఆర్థికమంత్రిని అభినందించి విశ్వవిద్యాలయముగూడ ఈస్కీమును అనుకరించవ దలచిందనిరి.

జనాబ్ ఇబ్రహీం సాహెబ్ కుటీర పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వము శ్రద్ధ వహించవలెనని చేనేతవారికి నూలుసప్లయి అవునట్లు చూడవలెననిరి.

జనాబ్ ఫరూకీ సాహెబ్ అనవసరముగ ఉద్యోగులను బదిలీ చేయకూడదనిరి.

శ్రీ మోతే నారాయణరావు మాట్లాడుచు ఖద్దరుకు ప్రాధాన్యముఇచ్చి నూలు ఇబ్బందిని తొలగించవలెననిరి. చేనేత వారికి నగదు సహాయమునకు చరఖా ఇచ్చి నూలు వడుకునట్లు చేయవలె ననిరి.

ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డి సమాధానము ఇచ్చుచూ ఇట్లు చెప్పిరి: నాలుగైదేళ్ల నుండి అనేక అవరోధముల, ఆటంకముల నెదుర్కొని నిలబడుటయే ఒక గొప్ప విశేషము. నూలు విషయములో ఈ ప్రభుత్వము చేయగల్గిన దంతా చేసియున్నాము. నూలు సప్లయి కొనియెడల శాంతి భద్రతల నిర్వహణ కష్టమవుతుందని ఇండియా ప్రభుత్వమునకు వ్రాసియున్నాము. దాని ఫలితముగ నూలు సప్లయి అవటం ప్రారంభి పైనదనిరి. ఇటీవల ప్రభుత్వము ప్రజాభ్యుదయ కార్యములకు పెచ్చించిన మొత్తములు వృథా కావనియు, వాని ఫలితము కొలక్రమేణా ప్రజలకు గ్రాహ్యము అనుభోగము అవుతుంది. ఖర్చు తగ్గించుటకు సిబ్బందిని తగ్గించుటకు వీలుపడదు. కెమిస్ట్రీ ఆనర్సు తరగతుల నిమిత్తము లయలాకళాశాలకు గ్రాంటు ఇవ్వబడెను. బొగ్గుల కాలేజీ గురించిన వివరములు నాకు జ్ఞాపకము లేదు. రిక్విజిషన్‌కు కొంత ఆలస్యమవుతుంది. మంజూరయిన యుద్ధానంతర ప్రణాళికలకు ఖర్చు చేసియున్నాము. శ్రీ సూర్యనారాయణ రావుకి 6 కోట్లు వినియోగించుకో లేక పోయినామనే కొరత వుండ నవసరము లేదు. బిల్డింగ్ గ్రాంటులను పెంచుటకు ప్రభుత్వము వద్ద ధనము లేదు. చేనేతవారు నారాయణ రావుగారి సలహా విశేషితిలో తేరనిరి.

అంతటితో అధ్యక్షులు సభను 30 తేదీకి వాయిదా వేసిరి.

జిల్లాబోర్డులకు విస్తృతాధికారములు

చెన్నపట్నం, మార్చి 21: మదరాసు కౌన్సిలు యీ వేళ మధ్యాహ్నం 2-30 గంటలకు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారి అధ్యక్షతను సమావేశమైనపుడు ప్రశ్నోత్తరముల సమయమున శ్రీ ఆర్. సూర్యనారాయణ రావుగారి మొదటిభాగమునకు సంబంధించిన విషయమును విచారణచేయుటకు ఒక కమిటీ నియమించవలసిన అవసరము యిదివరకు కన్పించలేదని జవాబులో చెప్పిరి.

ప్రశ్నలో రెండోభాగమునకు సమాధానముగా మునిసిపాలిటీలమీద ప్రస్తుతం స్థానిక పరిపాలనాశాఖకు గల అజ్ఞాయిషీ అధికారములు కొంత తగ్గించుకొని మునిసిపల్ సంఘాలకు ఎక్కువ అధికారాలాపగి పునర్నిర్మాణము గావించవలెనని సలహాసంఘ సిఫార్సులను ప్రభుత్వము పరిశీలిస్తున్నదనిరి. జిల్లాబోర్డుల ప్రస్తుతస్థితి వాటిభవిష్యత్తు ఆలోచించి వాటి అధికారములను విస్తృత మొనర్చుటగూర్చియు వాటి ఆర్థికస్థితి అభివృద్ధి చేయుటగూర్చియు విచారణ చేయుటకొక అనధికార కమిటీని నియమించాలనే సూచన ప్రభుత్వం ఆలోచనలో నున్నదనికూడా తెలిపిరి. పంచాయితీలకొత్తచట్టం ప్రకారం పంచాయితీలు తమ వ్యవహారములను నిర్వహించుకొనుటలో వాటికి ఎక్కువ బాగ్యతలు వప్పగింపబడి యున్నదనికూడా పలికిరి.

ఆంధ్ర ప్రాంతములకు తీవ్ర అన్యాయం

అసెంబ్లీలో ఆంధ్రసభ్యుల ఆరోపణ

చెన్నపట్నం, మార్చి 21: 1950-51 అదనపు ఖర్చులనుగూర్చి మద్రాసు అసెంబ్లీవారు చర్చ గావించినప్పుడు పలాంగారు మాట్లాడుచూ ఆంధ్రులకు పరిపాలనలో ఎంతో అన్యాయం జరుగుచున్నదనిరి. గతపదేండ్లలో నీటిపారుదలకు రాష్ట్రంలో 17½ కోట్లు ఖర్చు చేయగా 1½ కోట్లు మాత్రమే సర్కారులలో ఖర్చుచేయుట అన్యాయమనిరి. విద్యుచ్ఛక్తి ప్రణాళికలక్రింద 22 కోట్లు ఖర్చు చేస్తే ఆరు కోట్లు మాత్రమే ఆంధ్రదేశమున ఖర్చుపెట్టినారు. పరిశ్రమల క్రింద 1½ కోట్లు దక్షిణాదిన ఖర్చుచేయగా 35 లక్షలు మాత్రమే ఆంధ్రదేశమున ఖర్చు చేసినారు. ఆంధ్రులకు జనాభాప్రకారం ఉద్యోగము లిచ్చెదనున్నది ఆచరణలో పెట్టుటలేదు. అన్నందులకు ఈమధ్య ప్రచార శాఖలో ఒక జూనియర్ తమిళ ఉద్యోగికి ప్రచురణల గెజెటెడ్ ఉద్యోగం ప్రచార మంత్రి ఇచ్చినారు. ఇది పక్షపాతమనుకోగాదో మంత్రులే తేల్చుకొందురుగాక. చిత్తూరుజిల్లా పూర్తిగా తెనుగు ప్రాంతమేనని సంజీవరెడ్డిగారు చెప్పుట సంతోషకరం.

స్పీకరు:- చిత్తూరులో ఉన్నకొంత ప్రాంతం పూర్వం ఉత్తర ఆర్కాటులోనిదే. (నవ్వు).

సంజీవరెడ్డిగారు:-ఇప్పటి ఉత్తర ఆర్కాడు అంతా ఒకప్పుడు చిత్తూరులోనిదే. (నవ్వు).

పలాంగారు:- చిత్తూరుజిల్లాలో రోడ్లపై తమిళంలో నోటీసు బోర్డులు వేయించి తమిళమయం చేయవలెనని మరమ్మతు ఇలాకామంత్రి యత్నిస్తున్నారు. చిత్తూరు జిల్లాబోర్డు అధ్యక్షులు ఇది అన్యాయమని అసమ్మతి తెలిపినారు. ఇది చాలా అక్రమం. ఇక ప్రభుత్వం శాంతిభద్రతల ఎంత చక్కగా పరిపాలిస్తున్నదో తెలుపుటకు మరో తార్కాణం. మల్లిఖార్జునశెర్మ అను కమ్యూనిస్టు మంత్రి మాధవ మీనన్‌గారి వద్ద శరణుపొందెను. ఆయన పోలీసు కమిషనరు వద్దకు పంపగా మల్లిఖార్జున శెర్మ పోలీసుకస్టడీలో చనిపోయెను. దీన్నిగూర్చి వింతయైన సందేహములు, శంకలు ప్రజలలో బయలుదేరినవి. అతను ఆత్మహత్య చేసుకున్నాడని మాత్రం ఉద్యోగులు చెప్పినారు. శాంతి భద్రతల రక్షణ ఇంతకన్న ఉత్తమంగా జరుపవలెననిరి.

నటేశన్‌గారు రెండు భాషల్లో మాట్లాడుచూ త్రాగుడు మాన్పించి భజనలు చేయించుటనిష్ప్రయోజకమనిరి. టీ, కాఫీ త్రాగుట కన్న శరీరమునకు హానికరమనిరి. ఇంగ్లండుకు స్పీకరును పంపించవలెననిరి.

విల్సన్‌గారు రామపాద సాగరం, కృష్ణా పెన్నారు ప్రాజెక్టుల నిర్మించిన ఆహారకరువు పోగలదనిరి. ముత్తయ్యచెట్టిగారు ప్రభుత్వ ఋణాల సందర్భాన అప్రతిష్ఠకరంగా వ్యవహరించరాదనియు, జమీందారీరద్దుకు పరిహారమివ్వకపోవుట సబబుగాదనియు చెప్పిరి. 2 వేల ఇంటెరిం ఇంజక్షన్లను హైకోర్టులో పడివసంగతి గమనించవలెననిరి.

చేగం అమీరుద్దీన్‌గారు ఈ సభవారికి ప్రభుత్వ వ్యయంపై కంట్రోలు లేకున్నదనిరి. అదనపుఖర్చు పద్ధతి ప్రజాస్వామ్య పద్ధతి గాదనిరి. 1937 కాంగ్రెసు ప్రభుత్వమునకు 1951 కి ప్రభుత్వమునకు తేడా వున్నదనియు ఇప్పటి సభ్యులు లాభం ఉద్యోగములు పొందవలెనని వర్తించుచున్నారనియు చెప్పిరి.

పట్టాభిరామన్‌గారు చేగం అమీరుద్దీన్‌గారు ఆ మాటలను వుపసంహరించుకోవలెననిరి. తాము వేరు వుద్దేశ్యముతో తెలుపలేదనియు కాంగ్రెసువారు స్వచ్ఛందసేవ చేయవలెననియు ఆమె తెలిపిరి.

మంత్రి గోపాలరెడ్డిగారు సమాధానం చెప్పుచూ ఆర్థికస్థాయి సంఘం, లెఖ్ఖల తనిఖీ ఇంకా జాగ్రత్తగ జరుపు వ్యవహారము ఢిల్లీ వెళ్ళి పరిశీలించెదమనిరి. మణిముక్తార్ ప్రాజెక్టు ఋణాల సందర్భమున ప్రభుత్వం అప్రతిష్ఠ కలుగనట్లు వర్తించలేదనియు, రైతులకు ఇతరులకు జరిగిన వ్యవహారమనియు తేరవెనుక ఏమి జరిగెనో చెప్పజాలమనియు తెలిపిరి. విద్యుచ్ఛక్తిని అయిదేండ్లలో జాతీయం చేసెదమనియు బస్సు రవాణా జాతీయం చేయబోవుట లేదనియు చెప్పిరి.

యణ రావుగారు స్థానికపరిపాలనా సంస్థల వ్యవహారములు లాభకరముగా సాగుటకు ఎంతవరకు సిబ్బంది అవసరమనే విషయము విచారణ చేయుటకు స్థానిక ప్రభుత్వ కమిటీ నొకదానిని నియమించవలసిన అవసరము ప్రభుత్వానికి ఎప్పుడైనా తట్టినదాయనియు పరిపాలనా విషయములో స్థానిక సంస్థలకు ఎక్కువ అవకాశములు అధికారము లాసగుటనుగూర్చి ప్రభుత్వమువారు యేమైనా ఆలోచనచేసినారాయనియు దాని విషయమై ఏదైనా నిర్ణయమునకు వచ్చినారానియు ప్రశ్నించిరి.

స్థానిక పరిపాలనామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు మొదటిభాగమునకు సంబంధించిన విషయమును విచారణచేయుటకు ఒక కమిటీ నియమించవలసిన అవసరము యిదివరకు కన్పించలేదని జవాబులో చెప్పిరి.

సంజీవరెడ్డిగారు: ఆధ్యక్షులు సభను రేపటికి వాయిదా వేయవలెనని కోరిరి.

అధ్యక్షులు: సభ ఇంకా కొంతసేపు నడుపుదుము. ఈ ప్రశ్నకు సమాధానము చెప్పుడు.

కల్లూరి చంద్రమౌళిగారు: ఈ ప్రశ్నకు సమాధానము చెప్పుచూ ఆర్థికస్థాయి సంఘం, లెఖ్ఖల తనిఖీ ఇంకా జాగ్రత్తగ జరుపు వ్యవహారము ఢిల్లీ వెళ్ళి పరిశీలించెదమనిరి. మణిముక్తార్ ప్రాజెక్టు ఋణాల సందర్భమున ప్రభుత్వం అప్రతిష్ఠ కలుగనట్లు వర్తించలేదనియు, రైతులకు ఇతరులకు జరిగిన వ్యవహారమనియు తేరవెనుక ఏమి జరిగెనో చెప్పజాలమనియు తెలిపిరి. విద్యుచ్ఛక్తిని అయిదేండ్లలో జాతీయం చేసెదమనియు బస్సు రవాణా జాతీయం చేయబోవుట లేదనియు చెప్పిరి.

యణ రావుగారు స్థానికపరిపాలనా సంస్థల వ్యవహారములు లాభకరముగా సాగుటకు ఎంతవరకు సిబ్బంది అవసరమనే విషయము విచారణ చేయుటకు స్థానిక ప్రభుత్వ కమిటీ నొకదానిని నియమించవలసిన అవసరము ప్రభుత్వానికి ఎప్పుడైనా తట్టినదాయనియు పరిపాలనా విషయములో స్థానిక సంస్థలకు ఎక్కువ అవకాశములు అధికారము లాసగుటనుగూర్చి ప్రభుత్వమువారు యేమైనా ఆలోచనచేసినారాయనియు దాని విషయమై ఏదైనా నిర్ణయమునకు వచ్చినారానియు ప్రశ్నించిరి.

స్థానిక పరిపాలనామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు మొదటిభాగమునకు సంబంధించిన విషయమును విచారణచేయుటకు ఒక కమిటీ నియమించవలసిన అవసరము యిదివరకు కన్పించలేదని జవాబులో చెప్పిరి.

ప్రశ్నలో రెండోభాగమునకు సమాధానముగా మునిసిపాలిటీలమీద ప్రస్తుతం స్థానిక పరిపాలనాశాఖకు గల అజ్ఞాయిషీ అధికారములు కొంత తగ్గించుకొని మునిసిపల్ సంఘాలకు ఎక్కువ అధికారాలాపగి పునర్నిర్మాణము గావించవలెనని సలహాసంఘ సిఫార్సులను ప్రభుత్వము పరిశీలిస్తున్నదనిరి. జిల్లాబోర్డుల ప్రస్తుతస్థితి వాటిభవిష్యత్తు ఆలోచించి వాటి అధికారములను విస్తృత మొనర్చుటగూర్చియు వాటి ఆర్థికస్థితి అభివృద్ధి చేయుటగూర్చియు విచారణ చేయుటకొక అనధికార కమిటీని నియమించాలనే సూచన ప్రభుత్వం ఆలోచనలో నున్నదనికూడా తెలిపిరి. పంచాయితీల కొత్తచట్టం ప్రకారం పంచాయితీలు తమ వ్యవహారములను నిర్వహించుకొనుటలో వాటికి ఎక్కువ బాగ్యతలు వప్పగింపబడి యున్నదనికూడా పలికిరి.

వాడ్రేవు జగ్గరాజుగారి అభినందనసభ

ఆంధ్రప్రముఖుల ప్రశంస

మదరాసు, మార్చి 21: అనులూరు నుండి శాసనసభకు ఎన్నుకొనబడిన శ్రీ వాడ్రేవు జగ్గరాజుగారి గౌరవార్థం సభ్యుల సంఘంవారు నిన్న సాయంకాలం వుడ్‌లాండ్సులో ఒకటంగిన విందునకు న్యా॥ వ. పల్లి నారాయణరావుగారు అధ్యక్షులై వహించిరి. (ఈవార్త సంగ్రహముగ నిన్న ప్రకటింపబడినది) స్పీకరు, కౌన్సిలు అధ్యక్షులు మంత్రి పెరుమాళ్‌స్వామిరెడ్డిగారు, కలక్టరు కోటేశ్వరరావు నాయుడుగారు, శాసన సభ్యులు పుర ప్రముఖుల నేకులు విందులో పాల్గొనిరి. డి. ముద్దు కృష్ణమ్మరాజుగారు సన్మానపత్రమును చదివినాక, అధ్యక్షులు జగ్గరాజును తాము చిరకాలము నుండి ఎరుగుదు మనియు, రాజకీయార్థిక సహకార సాంఘికోద్ధరణ కార్యములందు 16వ ఏట నుండి పనిచేసి, అనేకసార్లు జెయిలుకి జెళ్లివచ్చిన ధీరుడనియు చెప్పిరి. అతను 35 సం॥లుగా చేస్తున్న ప్రజాసేవ కాంగ్రెసు కృషి యీ నాటికి గుర్తింపబడి శాసనసభకు ఎన్నుకొనబడుట ముదావహమనియు, ఈ కార్యమునందు వారికి జయమగునాక యని శ్రీ సత్యనారాయణ రావుగారు ఆశీర్వదించిరి.

శ్రీ ప్రకాశం పంతులుగారు, జగ్గరాజును గూర్చి తాము క్రొత్తసంగతులు నేడు తెలుసుకొంటిమనిరి. మొదట వీరినిగూర్చి కొన్ని సందేహములుండెను కాని, పరిచయమయిన కొద్దీ తన తప్పు తెలుసుకొంటినని, ముక్కుసూటిగ పోయే ప్రజాసేవకుడనిరి.

శ్రీ వి. వి. గిరిగారు జగ్గరాజుగారు సర్వదా ప్రజాసేవకుడుగా అడుగునబడినవారిని ఉద్ధరించెడి వాడనిరి.

శ్రీ బులుసు సాంబమూర్తిగారు, జగ్గరాజు శాసనసభకు నిలచుటకు ప్రోత్సహించిందితామేననియు, 13 సం॥లనుండి ఉద్రేక పూరితుడగు యీ యువక ప్రజాసేవకుని పరిచయం గలదనియు, యిపుడనేకమంది సోషలిస్టు, కమ్యూనిస్టులతో భావసామ్యం గలవారే కాంగ్రెసులో నెగ్గుతున్నారనియు చెప్పిరి.

శ్రీ బి. ఎస్. మూర్తిగారు, జగ్గరాజుగారు కోనసీమలో హరిజనులతో కలసిమెలసి పని చేసినందున, వారిపట్ల బలంతోనే గెలిచినదనిరి.

శ్రీ క్రో. లింగరాజుగారు, జగ్గరాజుగారు అనేకమందికి అనేకవిధముల చేతనయిన సహాయంచేసే అలవాటు గలవారనియు, వాణక్యునివంటి బ్రహ్మాండ నాయకుని (కళా) స్థానంలో శాసనసభకు వచ్చినందున, వారి పని మరీక్షణంగా నుండునని రి.

శ్రీ దిగుమర్తి రామస్వామి శ్రీ పైడా వెంకటనారాయణ, శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు పిదప, ఎల్. ఎన్. గోపాల స్వామి, తింత సుబ్బారావుగార్లు శ్రీ జగ్గరాజుగార్ని ప్రశంసించుచు ఉపన్యసించిరి. నండూరి నరశింహారావుగారు, జగ్గరాజుగారు కలకత్తా కాంగ్రెసుకి పోపనేక గుప్తగారు అరెస్టుకాగా వారి పతి అతని ఉపన్యాసం చదువుచుండగ, ఆమెను పోలీసువారు అరెస్టుచేయగా, ఆమె చేతి కాగితాలు తీసుకొని తాము చదివి [illegible] మును అధ్యక్షస్థానమునందుండి ధైర్యంతో కొనసాగించెనని తెలిపిరి.

జగ్గరాజుగారి జవాబు

సన్మానమునకు కృతజ్ఞత తెల్పుచు, అధ్యక్షులు చెప్పినట్లు తన వ్యవహారమంతా చిరకాలయీయెన్నిక గూడ, అసాధారణంగా జరిగినదేనని జగ్గరాజు గారనిరి. కక్షులు పార్టీ టిక్కెట్టు మీద ఓటు యివ్వక తాను తమ ప్రతినిధిగా శాసనసభలో న్యాయం సాధించగలనని నమ్మకం ఉంటెనే ఓటు యిమ్మనితాను కోరగ, ఓటరులు ముఖ్యంగా హరిజనులు పాటకపు జనము ఓటిచ్చినదనియు, ఆంధ్రకేసరికి అనుగుణ్యంగా నుండి పనిచేస్తానను నమ్మకంతో గెలిపించిరనియు తెలిపిరి. అసెంబ్లీ మెంబరంటే ప్రజల నౌకరన్నమాట 35 సం॥లుగా ప్రజానౌఖరీచేస్తున్న తాము యికముందు గూడ ప్రకాశంగారి నాయకత్వాన్ని అనుసరించి పని చేయదలచినానని చెప్పిరి.

అధ్యక్షునకు వందనములతో సభముగిసెను.

కీ॥ శే॥ అష్టావధాని పింజల సుబ్రహ్మణ్యంగారు

మద్రాసు, మార్చి 21: రాష్ట్రచేనేత సహకార సంఘ డైరెక్టరు గారైన భిట్టుకుమార స్వామిగారు యీక్రింది విధముగా తెలియజేయుచున్నారు:

విజయవాడ మునిసిపల్ హైస్కూలు తెలుగు పండితులు, అష్టావధాని, ఉభయ భాషా ప్రవీణ శ్రీపింజల సుబ్రహ్మణ్యముగారు తమ 49 వ ఏట దేవాంగపేటలో వారి స్వగృహమున ఈ 16 న సాయంత్రం 3 గంలకు స్వర్గస్థులైరి. వారు కడుపునొప్పి బాధచే చాలకాలమునుండి బాధపడుతూ, ప్రకృతి చికిత్సపొంది యుండిరి. వీరు అనేకచోట్ల అష్టావధానము, నేత్రావధానము చేసిరి. "సుభాషిత రత్నాకరము" "జ్ఞానకోటయ్య యశశ్చంద్రిక" మొదలగు పెక్కుగ్రంథములు రచించిరి. దేవాంగప్రభ, దీనప్రభ, యనుమాస పత్రికల ద్వారా దేశసేవజేసిరి. వీరికి యిద్దరు కుమార్లు, యిద్దరు కుమార్తెలు గలరు. లోగడ మోర్రిగ్రామములో పండిత మహాసభలో వీరికి ప్రభుత్వ ఆస్థానకవి శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు "కవిశేఖర" బిరుదమును మోర్రిగ్రామ కాపురస్తులు సువర్ణ ఘంటాకంకణములు బహూకరించిరి. వీరి ఆత్మకు శాంతి గలుగ గలందులకు పరమేశ్వరుని ప్రార్థించుచున్నాము.

రేడియోలు

1951 మార్చి 1 తే. నరికి చెన్నరాష్ట్రమునందు 1608 రేడియోలు ప్రజాసమూహం వినుటకుగాను స్థాపింపబడినవి.

1169 పంచాయతీ బోర్డులందు, 256 మునిసిపాలిటీలందు, 46 పాఠశాలలందు 132 యితర సంస్థలందు వాటి నురమ్మత్తు కార్యములు చూచుటకు 67 కేంద్రాలు గలవు. పాలీనా ఖర్చులు రూ. 4,00,750 అనును. అందు రూ. 1,79,900 మాత్రం వసూలగుచున్నవి.

రేడియో

మార్చి 24 శనివారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 రాధ. జయంతి (ర) 7-30 సి. హెచ్. సత్యదేవి 8 ఆంగ్లమున వార్తలు 8-15 భోరున కోరస పాటలు (ర).

మ॥ చిత్రవాణి (ర) నటకి, పసాలే అట్టి, ప్యారీ జీర్, సీటీ, మీనాబజార్ హుమాయూన్, హుమాదా పసార్, గృహిణి, దర్ 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 గానసుధ (ర) మధురమణి అయ్యర్. 1-50 తెలుగున వార్తలు 2 వనితావాణి. మన బాధ్యత. కుటీర పరిశ్రమలు ప్రసంగం. చుండూరి రత్నమ్మ వేణుగానము సుందరస్త్రీ అద్దుకు రూపకము రచన మునిమాణిక్యం నరసింహారావు దనిశాలోకం.

సా॥ 5-30 జోస్యులవిశ్వనాథం 6 ఆంగ్లమునవార్తలు 6-10 హిందీలో వార్తలు. 6-20 స్థానిక ప్రకటనలు. వాతావరణము. 6-30 గ్రామస్థుల కార్యక్రమం, స్వయం సమృద్ధి పశుసంపద, ప్రసంగం, ప్రోగాపే మదుమురళి గేయం విశేషాలు ప్రకటనలు దరలు వాతావరణము. 7 తెలుగున వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. సినిమా సంగీతం (ర) అదృష్టదీపుడు- బీదలపాట్లు మహల్. మాకాప్యార్, 7-30 ఉరదు కుకలోపరి లోతల ఉత్తరాలకి జవాబులు. 7-45 వేణువు. వీణ నిలయవిద్వాంసులు 8 వి. హెచ్. సత్యదేవి 8-30 జోస్యుల విశ్వనాథం 9-0 ఆంగ్లమున వార్తలు. 9-15 ఎం. ఎల్. వసంతకుమారి (ర) 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము. 7-30 టి. ఎస్. కృష్ణమూర్తి భాగవతర్ 8 ఆంగ్లమున వా॥.

మ 1 మహిళామండలి మరుల మాతంగి నాటకా గీతం ఈదులో ఇంపు అనుచ వైశ్యాసం ప్రసంగం వి. పద్మావినిమ్మ కారినెట్ వాద్యము అమవినాయక నాటక 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 పిలిం సంగీతం (ర) సి. ఎస్. జయరామన్ ఎన్. సి. వసంతకోకిలం. జోహరా 2-10 (ర) వలె. 2-15 సి. రమాపతి 2-45 గానమంజరి (ర) 4 (ర) వలె.

సా 5-30 వి. రుక్మిణి వీణ 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము

క్రిక్కిరిసిన 8-వ వారము

సంసారం

వతా టాకీస్‌లో (పల్లవరం)

నం 2 ఆటలు సా. 6 గం. రా. 10 గం.
శని, ఆదివారములు మ. 2 గం. లకు మాటినీ.

పెండరు నోటీసు

్రిక్టుబోర్డు ఆఫీసు, గుంటూరు.

్రిక్టుబోర్డుకు దాని సబార్డినేట్ ఆఫీసులకు, సంస్థలకు కావలసిన స్టేషనరీ వస్తువులు 1951-52 సం॥నకు సప్లయి చేయుటకు సీలువేసిన పెండర్లు గుంటూరు డిస్ట్రిక్టు ప్రెసిడెంటు అడ్రెసుకు 29-3-51 సా. 5 గం.ల లోపుగా చేరులాగున పంపుచున్నాని.

నిమిది అణాల స్టాంపులు పంపి దరఖాస్తు గుంటూరు డిస్ట్రిక్టుబోర్డు సెక్రటరీగారి స్టేషనరీ సామానుల జాబితాతో సహా పెరు మరతుల కాపీ పొందవచ్చును.

ఎం. గురువారెడ్డి,
వైస్ ప్రెసిడెంట్, డి. బోర్డు,
మార, 11—3—51.

Under Sec. 22A (I) of M. L. B Act 19.

ద్రాసు హైవేసు డిపార్టుమెంటు.

పెండరు నోటీసు

పనిపేరు: రాజంపేట - కదిరి రోడ్డు 48/7-8 మైలులో కాజ్‌వేకట్టుట.

కనుబరచిన పనికిగాను సీలువేసిన పెండర్లు కడప హైవేసు డివిజనల్ ఇంజనీయరు వారిచే 17—4—51 నేదీ మధ్యాహ్నము 4 గంటలవరకు తీసుకొనబడును. పెండర్లు పెడ్యూల్లు రు 20-5-0 లు గల డివిజను మేనేజరుగారి వద్దనుండి 4—4—51 నుండి 12—4—51 వరకు ఆఫీసు వేళల్లో పుచ్చుకొనవచ్చును. (రు పైకము వాపసు యివ్వబడదు) పెండరు వెంట కౌల్లించవలసిన ధరావతు మొత్తము రు 4,200/-లు. యితర వివరములను ఇంజనీయరు వారి నడిగి తెలిసికొనవచ్చును.

డివిజనల్ యింజనీయరు,
హైవేసు, కడప.

అతిమూత్రవ్యాధి వారంరోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెరపోవటం అతి మూత్రవ్యాధి అందురు. ఇది చాలా ఉపద్రవకరమైన వ్యాధి. అందే దీని కొలతలనివలన కలుగు కాజ కారోజు మృత్యువుకు అనన్నమవుతారు. దీనికి డాక్టర్లు ఇన్‌సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా అదుపు కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతవరకు మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచి వుండును. ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం అధికముగా పోవటము, దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, తురుపులు, కంటిపొర తర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేనకు వేలమంది మృత్యు ముఖంనుండి ఒయటపడ్డారు. దీన్ని వాటితే రెండవ లేక మూడవరోజునుండే, మూత్రంలో చక్కెరతగ్గించి ప్రత్యేక మూత్రం గూడ నివారిస్తుంది. మూరు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి వథ్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరంలేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు 6—12—0 లు.
ప్యాకింగు, పోస్టేజి ఉచితము.

వీనస్ రీసెర్చి లేబరేటరీ,
పోస్టు బాక్సు నం. 587, కలకత్తా (A. P.)

GOLDEN JUBILEE OFFER.
MADE UNDER SPECIAL INSTRUCTIONS.
EACH GTD. FIVE YEARS

No. 1 — Size 6½"

5 Jewels Chrome	32/-	Rolled Gold	35/-
7 Jewels Chrome	37/-	Rolled Gold	40/-
15 Jewels „	46/-	Rolled Gold	48/-

No. 2 — Size 7½"

5 Jewels Chrome	31/-	Rolled Gold	35/-
7 Jewels Chrome	33/-	Rolled Gold	37/-
15 Jewels „	45/-	Rolled Gold	47/-

No. 3 — Size 11"

5 Jewels Chrome	22/-	Superior	24/-
With Radium	24/-	Centre Second	25/-

Water Proof 15 Jewels 60/-

No. 4 — Size 8½"

5 Jewels Chrome	32/-	Rolled Gold	34/-
7 Jewels Chrome	34/-	Rolled Gold	36/-
15 Jewels „	48/-	Rolled Gold	56/-

No. 5 — Size 6½"

5 Jewels Chrome	24/-	Superior	27/-
5 „ Rolled Gold	30/-	Superior	32/-
15 Jewels Chrome	45/-	Superior	48/-
Eng. Time Piece	24/-	Superior Eng.	25/-
Pocket Watch	12/-	Superior	15/-

Packing Postage Sales Tax Free.
CARONA WATCH CO.
Post Box No. 6729, Calcutta—7

పాడిపోవుటకు ప్రయత్నించిన కమ్యూనిస్టు ఖైదీ

హైదరాబాదు మిలిటరీ కాల్చివేత

హైదరాబాదు, మార్చి 21: మిలిటరీ అధీనంనుంచి తప్పించుకు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా గత 1949 నవంబరు 30-వ తేదీనాడు కమ్యూనిస్టు డిటెన్యూ రంగాచారితోబాటు సదెర రాజయ్యరెడ్డి కాల్చి చంపబడినాడనే నిమయం ఈ రోజున హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచివారు రాజయ్యరెడ్డి తరఫున ఆయన బావమరది పెట్టుకొన్న హేబియస్ కార్పస్ అర్జీని విచారణ చేస్తున్న సందర్భంలో అడ్వొకేట్ జనరల్ రావు బహదూరు వి. రాజారాం అయ్యరుగారు వల్లడించారు. ఏ పరిస్థితుల్లో అతన్ని కాల్చి చంపింది వారం రోజుల్లో తెలుప వలసిందిగా కోర్టువారు అడ్వొకేట్ జనరలును కోరారు.

రంగాచారి ఈ మధ్యనే కాల్చివంపబడినాడని, ఆయన తరఫున ఆ కోర్టులో దాఖలైన ఒక హేబియస్ కార్పస్ అర్జీని విచారించే సందర్భంలో అడ్వొకేట్ జనరల్ ఇండియా సుప్రీం కోర్టులో ప్రకటించి వుండినాడు.

హైద్రాబాద్ ప్రభుత్వ విస్తరణ సమస్య

ఉపసంఘ నియామకం

హైదరాబాదు, మార్చి 21: ప్రభుత్వ నిర్వహణలో మార్పులనుగురించి చేయబడిన ప్రతిపాదనలూ, ప్రతి ప్రతిపాదనల విషయమై సంస్థాన కాంగ్రెసు కార్యవర్గంవారు అవలంబించవలసిన ఖరారు యెట్టిదో విస్పష్టపరుస్తూ ఒక ప్రకటన సిద్ధంచేయనందుకుగాను సంస్థాన కాంగ్రెసు అధ్యక్షుడు డి. జి. బిందూ, రెవిన్యూమంత్రి బి. రామకృష్ణరావు, స్వామి రామానందతీర్థ గార్లతో ఒక ఉపసంఘం ఏర్పాటు చేయబడింది.

వి. కె. కృష్ణమీనన్

సికిందరాబాదు, మార్చి 21: లండనులో ఇండియా హైకమిషనరుగా ఉంటున్న వి. కె. కృష్ణమీనన్‌గారు ఈ వారాంతంలోగా హైదరాబాదుకు రానున్నారు. 25-వ తేదీనాడు ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయం వారి స్నాతకోత్సవంలో స్నాతకోపన్యాసం చేస్తారు.

సికింద్రాబాదు మునిసిపల్ ఎన్నికలు: పోషలిస్టుల బహిష్కరణ

సికిందరాబాదు, మార్చి 21: ఎన్నికల సందర్భంలో పొడనూపిన అవ్యవస్థలను బట్టిన్నీ, అవి స్పష్టమైన కారణాలు చెప్పుకూ వారి నామినేషన్ కాగితాల నిరాకరణం మూలాన్నా హైదరాబాదు సోషలిస్టు పార్టీవారు మునిసిపల్ 2 ఎన్నికలను బహిష్కరించ తలచినవి తీర్మానించిన దరిమిలాను అలాంటి తీర్మానాన్నే ఒకటి చేశారు.

రెండవ మహా గొప్ప రాజకీయ కక్ష యొకటి యీ విధంగా రంగంనుంచి తప్పుకోవడంతో ఈ మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెసుకు గొప్పవిజయం లభించగలదని ఆశింపబడుతున్నది. గాంధీయ అభ్యర్థులలో చాలామంది పోటీలేకుండా కూడా ఎన్నుకోబడవచ్చు.

ప్రభుత్వంవారు ఈ మునిసిపల్ ఎన్నికలు నిర్వహించడంలో చాలా పక్షపాతి వైఖరి ప్రదర్శించారనీ, ఈవిషయంలో రిటర్నింగ్ ఆఫీసర్ల ప్రవర్తనను గురించి బహిరంగ విచారణ జరిపించవలెననీ, ఆరిటర్నింగు ఆఫీసర్లలో చాలామంది న్యాయవిరుద్ధమైనట్టివన్నీ, హేతువాదదూరమైనట్టివన్నీ, పద్ధతిలో పనిచేశారనీ హైదరాబాదు సోషలిస్టు పార్టీ పార్లమెంటరీ కార్యదర్శి ఆర్. వి. విద్యాప్‌గారు ఆరోపణచేశారు.

పోటీలేకుండా 50 మంది కాంగ్రెసు వాదుల ఎన్నిక

సికిందరాబాదు, మార్చి 22: హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంస్థాన కాంగ్రెసువారు నిలబెట్టిన కాంగ్రెసువాదులలో 50 మంది పోటీలేకుండా ఎన్నికైనారు. మిగిలిన పదిస్థానాల్లోకూడా మరికొన్ని స్థానాలు పోటీలేని పర్యవసానంగా కాంగ్రెసువారికి లభిస్తాయని భావింపబడుతున్నది.

అలాగే సికిందరాబాదు మునిసిపల్ ఎన్నికల్లోకూడా మొత్తం 28 స్థానాలలోకి 15 స్థానాలు సంస్థాన కాంగ్రెసువారికి పోటీలేకుండా లభించాయి.

హైదరాబాదు వార్తలు

నిర్మూల

స్థానికపరిషత్తు కార్యకర్తలు శ్రీ నారాయణ, నర్సింగయ్యగారల కృషివల్ల ప్రభాతేరి, అక్షరాన్యులను చేయుటకు ప్రమాణ పత్రములు, సారస్వత పత్రులు జరికి గ్రామీణులలో నూతన చైతన్యము కలిగించిరి.

జాతరలో సారస్వతము, హకీంపేట

ఈనెల 2-వ తేదీన హకీంపేట తాలూకా కోడంగల్లులో స్థానిక జాతర సందర్భమున శ్రీ దోరేపల్లి బాల్‌రెడ్డిగారి అధ్యక్షతన సారస్వత ప్రచారము సాగినది. మంత్రిప్రగడ వేంకటేశ్వరరావుగారు సారస్వత పరిషత్తు చేయుచున్న కృషిని తెలిపి, వయోజనులను విద్యావశ్యకతనించ చక్కని పాటలు పద్యములతో దూరదర్శన యంత్ర సహాయమున ప్రబోధించిరి.

చిట్టంపల్లిలో రాత్రి పాఠశాల

ఆంధ్రసారస్వత పరిషత్తు కార్యకర్తలు గోపాలరావు, బ్రహ్మయ్యగారలు వయోజనులకు బోధించి అక్షరవదిమందిని పాఠము చేసి చదువు నేర్పుటకు ప్రారంభించారు.

వయోజన విద్యాప్రచారముగాను ఈగ్రామములోను, పోతురెడ్డి, కంజిపల్లిలో ప్రచారము సల్పి అక్కడ రాత్రి పాఠశాలలకు ఏర్పాటు చేయుటకు కోరడమైనది.

హత్యానేరానికి యావజ్జీవ ఖైదు

దువ్వూరు గ్రామపార్టీల కొట్లాటపై కడప జడ్జీతీర్పు

కడప, మార్చి 19: ప్రొద్దుటూరు తాలూకా దువ్వూరు గ్రామపార్టీల తిగాదా సందర్భంలో సీతారామయ్య అనునతనిని, బరిశెతో పొడిచి హత్యచేసిన నేరమునకు, యస్. కొండయ్య అనునతనికి యావజ్జీవ ఖైదుశిక్ష విధించుచూ, కడప సెషన్సు జడ్జీ పి. యస్. చంద్రశేఖర్ అయ్యరి గారు, యీ 15న తీర్పు నెస్పరి. ఈ కేసులో, ముద్దాయిలుగా ఎందబడిన మిగతా తొమ్మిదిమంది నిర్దోషులని చెప్పుచూ, వారి విడుదలకు జడ్జీగారు ఉత్తరు వొసంగిరి.

దువ్వూరు గ్రామంలో, ఉభయ పార్టీలకు యేర్పడిన తిగాదాల పర్యవసానమే యీ హత్య. ఈ పార్టీలకు నాయకులు పి. యల్లయ్య, రామకృష్ణయ్య గారలు. రామకృష్ణయ్య, ఆయన సోదరులు యిరువురు వీరిలో ఒకరు హత్యిగావింపబడిన సీతారామయ్య - 1948 లో ఒక హత్యానేరంలో తనుల్కొనిరి. ఈ హత్యానేరంలో, రామకృష్ణయ్య విడుదలైనారు కాని సీతారామయ్యకు శిక్షవిధింపబడెను. అయితే, భారతి రిపబ్లిక్ దినోత్సవ సందర్భమున శిక్షాకాలము పూర్తిగా అనుభవించ కుండగనే, సీతారామయ్య విడుదల అయ్యెను. వెంటనే నుల్లి గ్రామపార్టీ తిగాదాలో జోక్యం కల్పించుకొనెను.

కొండయ్యతోనూ, అనంతరం ముద్దాయిలలో ఒకరితోనూ, సీతారామయ్యకు తిగాదా వచ్చుటచేత, యీ తిగాదా సందర్భమున 10-4-50 తేదీ ఉదయం, సదరు సీతారామయ్యను కొండయ్య బరిశెతో పొడిచి తీవ్రముగా గాయపరచెను. మిగతా ముద్దాయిలుగూడా బరిసెలు, గొడ్డళ్లు మొదలగువాటితో సాయుధులై ఎదుర్కొని కొట్టిరి.

అటుపిమ్మట పోలీసులువచ్చి పరిస్థితి, అదుపులోకి వచ్చుటట్లు కన్పించనందున, కాల్పులు జరిపిరి. ఈ కాల్పులలో ఒకడు మరణించెను, యిద్దరు గాయపడిరి.

యస్. కొండయ్య (2 వ ముద్దాయి) సీతారామయ్యను పొడిచి చంపెనను అభియోగము రుజువైనదని అంగీకరించుచూ, జడ్జీగారు పైన చెప్పినట్లు, కొండయ్యకు యావజ్జీవఖైదు శిక్ష విధించిరి.

ప్రాసిక్యూషన్ సాక్ష్యము సరిగా లేనందున, మిగతా ముద్దాయిలను విడిచిపుచ్చిరి. ముద్దాయిల తరఫున కడప న్యాయవాది వి. కృష్ణమాచార్య ప్రొద్దుటూరు న్యాయవాదులు యస్. కృష్ణమూర్తి, వి. కొండారెడ్డిగారలు వాదించిరి.

స్వ. వి.

కడప బస్సుస్టాండు: కోర్టులో దావా దాఖలు

కడప, మార్చి 19: ఎస్ పిచ్చయ్య ధర్మసంఘముపై ఒక దావా వేసిరి. తమకును పురపాలక సంఘమువారికిని ఒక ఖాళీస్థలము విషయములో లోగడ వ్రాసిన ఖరారు నామాలో ఆ భూమి విస్తీర్ణము తప్పుగా నమోదు అయినందున ఆ ఒప్పందము చెల్లనేరదని యస్ పిచ్చయ్య ధర్మసంస్థవారి వాదన. ఈ స్థలములోనికి పురపాలకసంఘమువారు శాశ్వతముగా ప్రవేశింపకుండు రీతిని 'ఇంజంక్షన్ ఆర్డరు' నీయ కోర్టును వేడిరి. అడిషనల్ జిల్లా మునసబు జి. రామయ్య నాయుడుగారు తాత్కాలిక యింజంక్షన్ యిచ్చి, కేసు ఈ 26 కు వాయిదా వేసిరి.

(స్వ. వి.)

పేరుశనగ వ్యాపారుని హత్య

కదరి, మార్చి 20: ఈ తాలూకా గాజుకుంటపల్లె తాళింకి కృష్ణయ్యశెట్టి అను పేరుశనగ వర్తకుడు వారం రోజులపుడు రాత్రి తన యింటి ముందు బయలులో మంచము మీద నిద్రించు చుండగా తెల్లవారు లోపల అతని నెవరో తల చిదుగ జోడించి చంపి వెళ్లిపోయినారు. అనుమానమున్న కొందరిపై అతనిభార్య పోలీసు అధికారులకు వాంగ్మూలమిచ్చినది. పోలీసులు కొందరిని అరెస్టు చేసిరి.

పొలకొండలో వస్త్రముల చోరీ

పొలకొండ, మార్చి 17: ఈ పూరి మార్కెటులో నున్న కొండదాడి రామచంద్రారెడ్డిగారి వస్త్రముల దుకాణములో ఇటీవల ఒక రాత్రి దొంగలుపడి రు. 2 వేల కిమ్మత్తుగల వస్త్రములను అపహరించిరి.

మానుకోటతాలూకా వార్తలు

మానుకోట మార్చి 21: నేరడ గ్రామస్థుడైన కొత్త రామస్వామి తాటిచెట్లకు, యిరువురు దొంగతనంగా కల్లు గీయుచుండగా, ఆ చెట్ల ఖామందు రామస్వామి, మరివిదుగురువచ్చి వాళ్ళను పట్టుకొనుటకు ప్రయత్నించగ ఉభయులకు సంఘర్షణ జరిగెను. దొంగలు యిద్దరిలో ఒకడు చనిపోయినాడు. రామస్వామి బలమైన గాయములు తగులుటచే మానుకోట ఆస్పత్రిలో చేర్చిరి. చనిపోయిన వానిశవము గూడా మానుకోటకు తీసుకొని వచ్చిరి.

ఈ తాలూకాజంగ్లిగొండ గ్రామంలో యీ 12న అగ్నిప్రమాదంవల్ల 34 యిండ్లు తగులబడి పోయినవి. 2 వేల రూ.ల నష్టము సంభవించెను.

ఈ తాలూకా పాతకర్ల పాడు గ్రామంలో, యీ 9వ అగ్ని ప్రమాదంవల్ల 50 యిండ్లు తగులబడి పోయెను. 20 వేల నష్టము వాటిల్లెను.

మానుకోట తాలూకా జమళ్ళపల్లె గ్రామంలో, యీ 7వ అగ్నిప్రమాదం వల్ల 11 ఇండ్లు తగులబడెను. 5 వేల రు.ల నష్టము కలిగెను.

సీతంపేట గ్రామములో వారము రోజుల క్రితం పూనం మంగయ్య తాటి చెట్లుఎక్కి కల్లు గీయుచుండగా కమ్యూనిస్టులు తుపాకి కాల్చిరి. అతను మరణించినట్లు తెలియుచున్నది.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఎన్నికలు

నీలం సంజీవరెడ్డిగారి తరఫున ప్రచారము

బరంపురము, మార్చి 19: నిన్నటిదినం అల్లూరి సత్యనారాయణ రాజుగారు, యిక్కడ బరంపురం, పత్రిపురం నియోజక వర్గాల ప్రతినిధులైన జస్టిస్ కృష్ణమూర్తి, వైశ్య రాజు నారాయణ మూర్తి, రాజుగార్లను, యింకా యితర కాంగ్రెసు నాయకులను కలసికొని, నీలం సంజీవరెడ్డిగారి అభ్యర్థిత్వమును బలపరచమని కోరుటకు వచ్చి యుండిరి. వారితో శ్రీకాకుళం జిల్లాలోని కళింగ సంక్రాంతిగారి శిష్యులలో ఒకరగు శ్రీబండి మూర్తన్నగారుకూడ విచ్చేసిరి. వారు రాష్ట్ర కాంగ్రెసు సభ్యుల నిద్దర్ని, ఇమ్మడిశెట్టి రామమూర్తి, గాదె నారాయణ మూర్తి, నాభి రామకృష్ణారావు, బోడపాటి సత్యనారాయణ ప్రభృతులను కలసికొని, సంజీవరెడ్డిగారి అభ్యర్థిత్వమును బలపరచమని కోరినట్లు తెలియుచున్నది. మా విలేఖరి వారిని కలుసుకొని, రాష్ట్రంలో పరిస్థితు లెలాగున్నవని అడుగగా, సంజీవరెడ్డిగార్ని అభ్యర్థిగా ఎన్నుకోవడంతో, అటో, యిటో అని సందిగ్ధంలోనున్న కొందరు వోటర్లు, నిశ్చయంగా సంజీవరెడ్డిగారి వైపుతిరిగి, స్వయంగా, ప్రత్యక్షంగా పనిచేయుచున్నారని తెలిపిరి.

అన్ని జిల్లాలలోను, సంజీవరెడ్డి గారి మెజారిటీ నిశ్చయమని, మొత్తం కనీసం 25 ఓట్ల మెజారిటితో గెలువగలమని చెప్పగలము. రంగాగారు తామే అభ్యర్థులుగా ఉండాలన్న పట్టుదల మీదనే రాజీప్రయత్నాలు భగ్నమైనవి. ఇక రాజీ ప్రయత్నాలు నిష్ప్రయోజనం. పోటీపడి గెలిచి, రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాలను సాధించగలమని అనుకుంటున్నాము." అని చెప్పిరి.

ఇక్కడి రెండు వోట్లుగూర్చి ఏమయింది, యిక్కడివారి అభిప్రాయ మేలాగున్నదనిఅడిగితే అది వారు నిర్ధారణగ ఏమీ చెప్పలేమంటూ, మేము నిరాశతో తిరిగిపోవడం లేదనిరి.

రంగాగారు పోటీనుంచి విరమించుట ఉత్తమం

తాడేపల్లిగూడెం, మార్చి 20: మానసిక పరివర్తనకలిగి కాంగ్రెసువాదులు సామరస్య భావంతో రాష్ట్ర కాంగ్రెసు రెండు కలలో పాల్గొనవలసిందని యిటీవల యస్. జి. రంగాగారు చేసిన ప్రకటనలను వ్యాఖ్యానిస్తూ, యీదిఫో రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షతకు పోటీచేయకుండా రంగాగారు విరమించుకొన్నచో చాలా యుక్తమని వ. గోదావరి జిల్లా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి నడింపల్లి తిరుపతిరాజుగారు తెలిపిరి.

రంగాగారు అధ్యక్షుడుగఉన్న కాలంలో ఆంధ్ర రాజకీయాలు అధ్వాన్న స్థితికివచ్చినవి కాబట్టి ఇతరులను పోటీమంచి తగ్గిపోవలసిందని చెప్పుటకంటె, తానే తగ్గిపోవుటమంచిది అని ఆయన [illegible]

[illegible] సంఘముపై ఒక దావా వేసిరి. తమకును పురపాలక సంఘమువారికిని ఒక ఖాళీస్థలము విషయములో లోగడ వ్రాసిన ఖరారు నామాలో ఆ భూమి విస్తీర్ణము తప్పుగా నమోదు అయినందున ఆ ఒప్పందము చెల్లనేరదని యస్ పిచ్చయ్య ధర్మసంస్థవారి వాదన. ఈ స్థలములోనికి పురపాలకసంఘమువారు శాశ్వతముగా ప్రవేశింపకుండు రీతిని 'ఇంజంక్షన్ ఆర్డరు' నీయ కోర్టును వేడిరి. అడిషనల్ జిల్లా మునసబు జి. రామయ్య నాయుడుగారు తాత్కాలిక యింజంక్షన్ యిచ్చి, కేసు ఈ 26 కు వాయిదా వేసిరి.

(స్వ. వి.)

టపాబంట్రోతు మరణం

నగరి, మార్చి 19: వేపనుంట గ్రామం నుండి పుత్తూరు పోస్టాఫీసుకు మొన్నటి దినం పగలు 1 గంటి టపాపంచి తీసుకొని వచ్చుచుండిన ఎ. మునస్వామి, దారిలో ఆకస్మాత్తుగా హృద్రోగముచే మృతి చెందెను.

తిరుపతి మేజిస్ట్రేటుకోర్టు

చంద్రగిరికి మార్చవద్దని న్యాయమూర్తికి విజ్ఞప్తి

తిరుపతి, మార్చి 19: నిన్న నిచ్చట మాకాను చేపియున్న మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పి. వి. రాజమన్నారుగారి వద్దకు స్థానిక న్యాయవాది సంఘ ప్రతినిధులు టి. ఇ. రాజగోపాలాచారి. ఎ. రామకృష్ణయ్య. కె. రంగస్వామి, ఎం. గోపాలాచారిగార్లు రాయబారము వల్లిరి. ఇచ్చటిఫస్టుక్లాసు మేజిస్ట్రీటుకోర్టును చంద్రగిరికి మార్చు ప్రయత్నమును విరమింపవలెనని వేడిరి. ఇచ్చట కోర్టులో సౌముల్లను, కాగితములు దాచుటకు తగినంత వసతి లేనందున కోర్టునే చంద్రగిరికి మార్చక, అందుకై ఒక ప్రత్యేక భవనము నైనా నిర్మించవచ్చును. లేదా, సబ్-జైలులో ఒక గదిని యిందు నిమిత్తమై వినియోగించవచ్చుననీ రాయబార వర్గమువారు తెలిపిరి. జైలు వసతులు చాలినంతగా లేని చంద్రగిరికి ఈ కోర్టును మార్పించిన న్యాయవాదులకు, క్లైంటులకు కూడ కష్ట మేర్పడగలదని నివేదించిరి. ప్రధాన న్యాయమూర్తి ఈ సందర్భము నగల దస్తావేజులు పరిశీలించి తన చర్యలు తీసుకొనెదమని సమాధాన మిచ్చిరి.

తిరుపతిరోడ్ల అభివృద్ధి కార్యక్రమం

మంత్రి చంద్రమౌళిగారి వద్దకు పురపాలక సభ్యుల రాయబారము

ఈ పురపాలక సంఘ అధ్యక్షుడు కె. ఎస్ రామయ్య, సభ్యులు కె. రామస్వామి అయ్యంగారు, కనిషనర్ ఎ. శంకరయ్యగార్లు నిన్న నిచ్చటి మకాములో నున్న స్థానిక పరిపాలన శాఖా మంత్రి కల్లూరి చంద్రమౌళిగారి వద్దకు రాయబారము వల్లిరి. ఈ పట్టణములో రోడ్ల అభివృద్ధికిగాను ఏర్పడియున్న పంచవర్ష ప్రణాళికలో 2 సంవత్సరముల కార్యక్రమములో కొన్ని రోడ్లను చేర్చుటకు ప్రభుత్వమెట్టి సందర్భములో నిరాకరించినదీ మంత్రిగారికి తెలిపి, ప్రభుత్వమువారీ విషయమును పునరాలోచించ వలెనని వేడిరి. అర్థగ్రాంటుకును, తమ 1951-52 బడ్జెటు ఆప్పుకును, ఈ పురపాలక సంఘము పెట్టుకొన్న దరఖాస్తులపై లిగు ఉత్తరువులు జారీ చేయించమని కోరిరి. ఈ విషయములలో తగు చర్య తీసుకొనగలమని మంత్రిగారు సమాధానమిచ్చినట్లు తెలియుచున్నది.

మైసూరులో యావత్తు ఇనాముల రద్దు

సెలెక్టుకమిటీకి బిల్లు ప్రతిపాదన

బెంగుళూరు, మార్చి 21: మైసూరుసంస్థానంలో యావత్తు ఇనాములనూ రద్దుచేసేబిల్లు ఒకటి రాష్ట్రశాసన సభవారు ఇవాళ సెలెక్టు కమిటీకి పంపించారు.

ఇనాందార్లకు తగిన పరిహార మివ్వాలు ఇప్పించి, అన్ని ఇనాములనూ ప్రభుత్వం వారే తీసుకోగలందులకు ఈ బిల్లు అవకాశ మిస్తున్నది. చిరకాలంగా గుత్తికున్నవారు ఆ భూములకు స్వాధీనానుభవదార్లుగా రిజిస్టరు చేయబడుతారు.

రెవిన్యూమంత్రి సిద్దయ్యగారు ఈ బిల్లును ప్రవేశపెడుతూ సంస్థానంలో మొత్తం రెండు వేలకుపైగా ఇనాము గ్రామాలున్నవనీ, ఈ అన్నింటికీ ఆ ఇనాందార్లకు పరిహార మివ్వవలసివస్తే ప్రభుత్వానికి దాదాపు 18 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందనీ చెప్పారు.

సంస్థానంలో భూమి అనురకం పద్ధతిని పరిశీలించిన ఒక సంఘంవారు చెప్పినట్లే నిపాదుల పేరుకే ఈ విషయంలో ఇప్పుడీ శాసనం చేయ తలపెట్టడ మయింది.

ప్రజాస్వామ్యకూటమి

ముదిగంటి జగ్గన్నశాస్త్రిగారి ప్రకటన

ప్రఖ్యాత కాంగ్రెస్‌వాదులు, దేశభక్తులు అయిన ముదిగంటి జగ్గన్నశాస్త్రిగారు తాము పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ ప్రజాస్వామ్యకూటమి కార్యవర్గములో లేమని, యీ కూటమిలో సభ్యత్వము విషయమును గురించి తమతో యెవరునుసంప్రదించియుండ లేదనీ ప్రస్తుత వర్గములలో చేరక తటస్థుడైనగ నుంటిమని మా విలేఖరికి చెప్పిరి.

దొంగవ్యాపారంలో దోపిడి

శివ తేదీ రాత్రి దొంగతనంగా బియ్యం తెస్తున్న స్త్రీలు పురుషులను ఎదిరించి, స్త్రీలకు మానభంగ మొనరించిన కదిరిపేలు, మరియిద్దరిని, చిన్నమాంజి అర్మగం అనువానిని, నల్లురిని పోలీసువారు అరెస్టుచేసిరి.

40 తు. గంజాయి స్వాధీనం

ధర్మవరం తాలూకా, తాడిమర్రి గ్రామం పోలీసు హెడ్ కానిస్టేబుల్ 18 తేదీ మధ్యాహ్నం అనంతపురంనుండి వార్నపల్లి పోయే సర్వీసు బస్సులో 40 తులముల గంజాయి స్వాధీనపరచుకొని యిద్దరిని అరెస్టు చేసినారు.

రాయలసీమ సాహిత్య సమ్మేళనం వాయిదా

ప్రొద్దుటూరు, మార్చి 22: రాయలసీమ సాహిత్య పరిషత్తు అధ్యక్షుడు గడియారం వెంకటశాస్త్రిగారి పిట్లు ప్రకటించుచున్నారు: "ఈ 25, 26 లలో జరుగవలసిన సాహిత్య సమ్మేళనము ప్రతికూలతల కారణ మనివార్యమై వాయిదా వేయబడినది. [illegible]

రాష్ట్రవార్తలు

కాళహస్తి

స్థానిక పోషలిస్టుపార్టీవారు ఈ 20 న ఇచ్చట వి. సామిశెట్టిగారి అధ్యక్షతన సభ జరిపిరి. అయినంపూడి చక్రధర్ ఉపేంద్రనాథ్‌గార్లు సోషలిస్టు ఆశేయములనుగూర్చి ప్రసంగించిరి.

నగరి

ఏకాంబరకుప్పం పంచాయతీబోర్డు సాధారణ సమావేశము ఈ 18 న ఎన్. జి. వరదరాజులు మొదలియారి అధ్యక్షతను జరిగినది. సాల్వపేటెడ, కరకంటాపురం, కరుమారవంకట పెరుమాలు రాజువారి పేట, వినాయకపురం గ్రామాలను తమ పంచాయతీబోర్డు అధ్యర్థములోనికి తెచ్చుకొనుటకు అనుమతించమని ప్రభుత్వమును కోరిరి.

ఆదోని

త్యాగరాజ భక్తమండలి యాజమాన్యమున శ్రీ నగరేశ్వర ఆలయములో యీ నెల 14 నుండి 19 వరకు శ్రీ స్వాములవారి వార్షికోత్సవముల జయప్రదంగా జరిగినవి. రోజు రాత్రి సంగీతకచేరీలు జరిగినవి. ఇందులో శ్రీ చల్లప్ప, పుష్పవనం, నాగేశభట్టు, జమలప్పగారలు, శ్రీమతి అర్రోగ్రాం జయలక్ష్మి కనకగిరి మాడామణి మొదలగు సంగీత విద్వాంసులు పాల్గొనిరి. బళ్లారి బ్రదర్సు, శంకరప్ప, గోవిందస్వామిగారలు ప్రక్కవాద్యములందు పాల్గొనిరి. కడపటిదినం త్యాగరాజు చిత్రపటమును పట్టణమునందు ఊరేగించిరి. కార్యదర్శి నాగేశభట్టుగారు అతిథులను తనరీతి సత్కరించిరి.

పూటుకూరు

శ్రీ సంగమేశ్వరస్వామి జాత్ర సందర్భమున ఏర్పాటు చేయబడిన పశుప్రదర్శనంలో సుమారు 4000 పశువులు పాల్గొన్నవి. ప్రదర్శనాన్ని జిల్లా పశు వైద్య శాఖాధికారి ప్రారంభించారు. పోటీలో గెలిచిన పశువులకు డిప్టీకలెక్టరు శ్రీ కృష్ణస్వామిగారు బహుమతులు పంచి పెట్టారు. ఇదే సందర్భములో స్థానిక వ్యవసాయ శాఖాధికారి శ్రీ యం. రామచంద్ర రావుగారు ఒక వ్యవసాయ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేయించి యుండిరి.

కంభం

రూరల్ లేవనింగు రద్దుపరిచిన తర్వాత ఈ గ్రామమున బియ్యం ధర పడి 1-8-0 మొ. 1-12-0 వరకు అమ్ముటచే జీతముల మీదనే ఆధారపడిన ఉద్యోగులకు, ఆ ధరకు జీవితము గడుపుట కష్టముగా నున్నదని, కలెక్టరు గారికి అర్జీ పెట్టుకొన్న ఫలితముగా యీ గ్రామమున ఏప్రిల్ 1 తేదీనుండి చౌకధాన్య విక్రయ దుకాణమును తెరచుటకు యేర్పాట్లు జరుగుచున్నవి.

ఫోన్లు ఇప్పుడు పేటెంట్ చేయబడినవి

అనుకరణలకు తూచి మోసపోవద్దు! బి.ఎస్.ఎస్.ఐ అనుమతితో ఈ లో-కరెంటు ఫాన్లు తయారైనవి. కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాలు ఆమోదించిన పట్టిక లోకలవు. మా ఆర్డర్లను ఇప్పుడే బుక్ చేసుకొండి.

మోడల్స్ కాస్సెల్స్

ఆనంద్ & లకీ ఏ/సి & ఆజాద్ డి/సి

మాచ్‌వెల్ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లి.
మేనేజింగ్ ఏజెంట్లు: కాస్సెల్స్ లిమిటెడ్
పట్టీలుండీ, ఢిల్లీ. ఫోన్: ఢిల్లీ 6472. టెలిగ్రాములు: 'MATCHWEL

శాఖలు:
పి. 86. అర్. ఇ. ఇ. స్ట్రీట్, బారా బజార్ కార్నర్, కల

23—3—51 శుక్రవారము విడుదల

విజయవాడ ... శేషు మహాల్ టాకీస్‌లో

ఇండియాలో యిదివర కెన్నడు తయారు చేయబడని గొప్ప చలన చిత్రము.

పాశ్చాత్య ఫిలిములకు సవాల్
మెహబూబ్ వారి

అందాజ్

నర్గిస్, దిలీప్ కుమార్, రాజకపూర్, కక్కా, వి. హెచ్. దేశాయ్ నటించిన చిత్రం.

త్వరలో రానున్న "పరదేశ్" కొరకు వేచియుండండి.

జనరల్ ఫిలిం డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ రిలీజ్.

అద్భుతమైన ఈ పెప్పు

PEPS

రాత్రి దగ్గులు, గొంతు రాచుకొనుట, రొమ్ము ఊపిరి తిత్తుల జబ్బులను పోగొట్టును.

మీరు పెప్పు బిళ్లలు దవ్వరించినప్పుడు, వాటి కొషధ గుణము గల సారములు శ్వాసనాళముల ద్వారా ఊపిరితిత్తుల లోనికి పోవును. అపాయకరమైన క్రిములను పెప్పు సంహరించును. గొంతుకు శమనము నిచ్చి. పెప్పు గొంతు రాచుకొనుట, వాపును తగ్గించి, ఊపిరి ధారాళముగా ఆడునట్లు చేయును. యెడతెగని దగ్గును పోగొట్టును. తీసుకొనుటకు యింపుగా నుండును.

PEPS

పెప్పు విషనివారకమైన గొంతు, రొమ్ము బిళ్లలు

దగ్గులకు, జలుబులకు, శ్వాసకాసలకు, రాచుకొన్న గొంతులకు, ఇన్ఫ్లుయంజా, రొమ్ముపడిశము, యితర రొమ్ము ఊపిరితిత్తుల వ్యాధులకు అమోఘమైన చికిత్స.

పీపుల్స్ బాటా అండ్ కో, కైయత్తు బాయక్ పీరి మదరాసు.

క్రీడారంగం

దక్షిణ భారత ప్రొఫెషనల్ బిలియర్డ్సు

సెమీఫైనల్సులో రమణ గెలుపు

మద్రాసు మార్చి 22: దక్షిణభారత వైశ్య సంఘంవారు నడుపుతున్న ప్రొఫెషనల్ బిలియర్డ్సు ఛాంపియన్‌షిప్పు నందు నిన్న పాయంత్రం ఆర్. వి. రమణ(విశాఖపట్నం) కె. వి. భాస్కరన్ (కోయంబత్తూరును) సెమీఫైనల్సులో ఓడించెను. స్కోరు 1123-867. ఈ ఆట నాలుగు గంటలసేపు జరిగెను. ఆట ప్రారంభమైనప్పటి నుండి కూడ రమణ మంచినైపుణ్యం ప్రదర్శించి 100,65,51 క్రేకులు వేసెను. నేడు పి. గోవిందన్ (కోయంబత్తూరు)కు రమణకు ఫైనలు ఆట జరుగును.

ఎం. యు. సి. ఫుట్‌బాల్

ఎం. యు. సి. ఫుట్‌బాల్ టూర్నమెంటులో బుధవారం సాయంకాలం క్వార్టరు ఫైనల్సు నందు బి అండ్ సి మిల్సుజట్టు కోజికోడ్ యంగ్ ఛాలెంజర్సుజట్టును 8-0 స్కోరుతో ఓడించిరి. మిల్సుజట్టు మొదటి నుండి కూడా బాగుగా ఆడిరి. వీరు మొదటి సగంకాలంలోనే మూడుగోలులు చేసిరి. తర్వాతి సగం కాలంలోను ఆట అంతరక్తిగా లేదు. కోజికోడ్ జట్టు మొదటి నుండి ఆటలో అనేక తప్పులు చేసెను.

ఎస్. ఐ. ఎ. ఎ. టెన్నిస్

దక్షిణ భారత అథిలెటిక్ అసోసియేషన్ వారు నడుపుతున్న టెన్నిస్ ఛాంపియన్‌షిప్పు నందు నిన్నమూడు ఆటలు జరిగినవి. సింగిల్సులో 36 గురు డబుల్సులో 20 జట్టులు, స్త్రీలు సింగిల్సులో 12 గురు జూనియర్ సింగిల్సులో 8 గురు పోటీ చేస్తున్నారు. నిన్న జరిగిన ఆటల ఫలితము లిట్లున్నవి. పి. పి. ఎస్. శేషాద్రి పి. ఎస్. చంద్రమౌళిని ఎం. ఎ. ఎం. ముత్తయ్య, సహస్రనామం, ఆర్. కృష్ణన్, కె. ఎస్. వరదింహన్‌ను ఓడించిరి. వి. రంగనాథన్‌కు ఆర్. కె. మూర్తిపై వాకోవర్ లభించెను.

మద్రాసు రైల్వేపోలీసు ఆటల పోటీలు

కాకినాడ, మార్చి 21: మద్రాసు రైల్వే పోలీసు వార్షిక ఆటల పోటీలు గత శనివారం నాడు ఇక్కడ రిజర్వు పోలీసు గ్రౌండులో జరిగెను. బెజవాడ సర్కిల్ ఛాంపియన్‌షిప్ గెలుపొందెను. జిల్లా కలెక్టరు వి. వి. సుబ్రహ్మణ్యన్‌గారి అధ్యక్షతను జరిగిన సభలో జిల్లా పోలీసు సూపర్నింటు గారి భార్య బహుమతులను పంచి పెట్టిరి. పోటీల ఫలితములు: పొడుమైలు పరుగు ఆర్. పి. సి. 622 (బెజవాడ), గోతాము కట్టుకొని పరుగు ఆర్. పి. సి. 445 (మద్రాసు) మైలు పరుగు (అందరికి) కె. సంపూర్ణరావు కాకినాడ మెకానిక్ హైస్కూలు హాండీ కాపరేసు. [illegible] సి. 948 (బెజవాడ సర్కిల్); బాండ్ రేసు ఎ. జోసెఫ్. (వెల్లూరు) మోకులాగుట. బెజవాడ సర్కిల్. తు పాకీ కాల్పుట బెజవాడ సర్కిల్ డ్రిల్లు బెజవాడసర్కిల్, రివాల్వరుకాల్పుట. సార్జెంటు కె. ఎస్. ఎస్. మూర్తి (బెజవాడ).

ఎ. సదానందం, డి. ఎస్. పి. (రైల్వే) గారి వందనములతో కార్యక్రమం ముగిసెను.

రంజీట్రాఫీ క్రికెటు ఫైనల్: హోల్కారు గెలుపు

ఇందూరు, మార్చి 21: రంజీట్రాఫీక్రికెటు ఫైనలు ఆట హోల్కారుజట్టు గెలుపొందుటతో నేడు ముగిసినది. హోల్కారు మొదటి ఇన్నింగ్సులో 429, రెండవ ఇన్నింగ్సులో 448 పరుగులు చేసిరి. గుజరాత్ మొదటి ఇన్నింగ్సులో 327, రెండవ ఇన్నింగ్సులో 356 పరుగులు చేసిరి. గుజరాత్ రెండవ ఇన్నింగ్సులో జానూభేల్ 152 పరుగులు చేసెను. ఆట అనంతరం హోల్కారు మహారాజా తల్లి చంద్రావతి హోల్కారుగారు గెలుపొందినవారికి ట్రాఫీ నొసంగిరి. రంజీ ట్రాఫీ టూర్నమెంటులో హోల్కారు జట్టు 1946, 1948 సం॥లలో రెండుసార్లు గెలుపొందియున్నది. 1945, 1947, 1950 లలో ఫైనల్సులో ఓడిపోయి ఉన్నది.

సినిమా నటీనటుల క్రికెటు పోటీ

రాజ్‌కపూర్ జట్టు గెలుపు

బొంబాయి, మార్చి 21: నేడు ఇక్కడ బెబోలెన్ స్టేడియంలో జరిగిన సినిమా నటీనటుల క్రికెటు పోటీయందు రాజ్‌కపూర్ జట్టు మొదటి ఇన్నింగ్సు అధిక్యంవల్ల గెలుపొందెను. యీ ఆట చూచుటకు దాదాపు 60 వేలమంది ప్రేక్షకులు వచ్చిరి. లక్షరూపాయలకు పైగా వసూలైనది. పోటీలో పాల్గొన్న జట్టులలో ఒక జట్టునకు రాజ్‌కపూర్, రెండవ జట్టునకు మోతీలాల్ నాయకులుగా నున్నారు. ఒక్కొక్క జట్టులోను 17 గురు చొప్పున ఆడిరి. వీరిలో ప్రసిద్ధసినిమానటీనటులైన నర్గీస్, అశోక్ కుమార్, బేగంపారా, దిలీప్ కుమార్, వనమాల, రంజన్, లీలా చిట్నీస్, శ్యామ్, నసీం, దేవ్ ఆనంద్, నిమ్మి, ప్రేమనాథ్, నళినీ జయవంత్, సురేంద్ర మున్నగువారున్నారు. ఈ ఆట చూచుటకు బొంబాయిగవర్నరు, బొంబాయి మేయర్ ఎస్. కె. పాటిల్ గూడ వచ్చిరి.

రాజ్‌కపూర్ జట్టుమందు బాటింగు చేయుట మారంభించి మధ్యాహ్నం 'లంచి' సమయానికి అందరూ అవుటయి మొత్తం 125 పరుగులు చేసిరి. మజార్ హుక్ 28, బేగంపారా 26, నర్గీస్ 17 పరుగులు చేసిరి. మోతీలాల్ జట్టులోని అజ్మేరి 21 పరుగులకు 7 వికెట్లు తీసుకొనెను. 'లంచి' అనంతరం మోతీలాల్ జట్టు బాటింగుచేయుటమారంభించి మొదటి ఇన్నింగ్సులో మొత్తం 41 పరుగులు చేసిరి. దిపచా 17 పరుగులుచేసెను.

రాజ్‌కపూర్ 16 పరుగులకు 6 వికెట్లు తీసుకొనెను. తిరిగి మోతీలాల్ జట్టు రెండవ సారి బాటింగుచేయుట మారంభించి సాయంకాలం ఆట నిలిపివేసే సమయానికి 4 వికెట్ల నష్టమునకు 58 పరుగులు చేసిరి. మోతీలాల్ 31 పరుగులతో అవుటు కాకుండా ఉండెను. మొదటి ఇన్నింగ్సు అధిక్యంవల్ల రాజ్‌కపూర్ జట్టు గెలుపొందెను.

అస్సాం రాష్ట్రంలో ఆఫీసర్ల అధ్వాన్నస్థితి

ముఖ్యమంత్రి వివరణ

షిల్లాంగు, మార్చి 19: అస్సాం రాష్ట్ర అసెంబ్లీ సభలో ముఖ్యమంత్రి విష్ణురాం మేధీగారు బస్తీటు చర్చ సందర్భమున పరిపాలక వర్గ వ్యవస్థయునకు కావలసిన మెత్తనును నుంజూరు చేయవలసినదిగా సభవారినికోరుచు యిట్లుపన్యసించిరి: పరిపాలనాధికార వర్గమునందు కొంత అసమర్థత ఏర్పడింది. కోర్టులలో జడ్జీలు సరియైన వేళకు కోర్టుపనిని ప్రారంభించుటలేదు. క్రిమినలు కేసులు పరిష్కారం కాక నిల్వ ఉంటున్నవి. గవర్నమెంటు కచ్చేరీలయందు ఆఫీసర్లు ఆఫీసు పనివేళలందే ఆఫీసు బయట కూర్చుండి కబుర్లు చెప్పుకొనుచున్నారు. ట్రజరీలకు సరియైన తనిఖీలు లేవు. డివిజను ఆఫీసరును ఒకనిని తిరిగి నియమించేయెడల ఉద్యోగాధికారుల పని యెక్కువ కట్టుదిట్టంగా సమర్థంగా నిర్వహింపబడగలదు.

రాష్ట్రములో అనేక అభివృద్ధి స్కీములు తయారుచేయబడినవి. వీటికి రూ 21 కోట్లు ఖర్చు అగును. ఈ స్కీములను ఇండియా గవర్నమెంటు పరిశీలించుచున్నది.

త్వరలో సింధుకు కొత్త మంత్రివర్గము

బర్తరఫ్ అయిన ఖురోకు ముఖ్య మంత్రిపదవి

కరాచీ, మార్చి 20: ఈ మాసాంతములోపుగా సింధులో క్రొత్త మంత్రివర్గ మేర్పడునని నమ్మకముగా తెలియుచున్నది. లంచగొండితనము, దుష్పరిపాలనము నగు ఆరోపణలపై 1948 సం॥ ఏప్రిల్‌లో బర్తరఫైన ముఖ్యమంత్రి ఖురో ప్రస్తుత ముఖ్యమంత్రి ఫజ్లుల్లాగారి స్థానమాక్రమించును. ఖురో మంత్రివర్గములో ఫజ్లుల్లాగారు మంత్రిగానుండును. ఖురో సింధు మున్సిపాలిటీగల అధ్యక్షుడు బొంబాయినుండి విడిపోయిన దాది సింధులో 17 మంత్రివర్గములు యేర్పడినవి. విభజన తరువాత ఆరు మంత్రివర్గములు రద్దయినవి. ఇది ఏడవది. ఖురోగారు లేపు ప్రధాని లియాకతాలీఖాన్‌గారిని చూచెదరు. ఇదివరకే ఆయన ఫజ్లుల్లాతో మాట్లాడియుండిరి. మూడు రోజులక్రిందట ఖురోగారు సింధు గవర్నరుతో మాట్లాడియుండిరి.

ఇండియా-పాకిస్థాన పునరైక్యత

నార్మన్‌థామస్ ఆశాభావం

బొంబాయి, మార్చి 20: ఇండియా, పాకిస్థాన్‌ల విభజన అంతమైపోయి, ఉభయదేశాలూ ఒకఫెడరేషన్‌గా ఏర్పడగలవన్న ఆశను అమెరికన్ సోషలిస్టుప్రముఖుడు నార్మన్‌థామస్ [illegible] "అమెరికా సోషలిస్టుపార్టీ బాలా బలహీనంగా ఉండటం ప్రపంచానికి కూడా నష్టదాయకమే. ఇండియా విదేశాంగ విధానాన్ని గురించి అక్కడ కొంతసానుభూతి, కొంతనిరసన, కొంత అయోమయపరిస్థితి ఉన్నవి. అమెరికా ప్రజలకు రాజకీయాలపట్ల ఆసక్తి లేదు. మొత్తంజనాభాలో సగంమందిమాత్రమే ఎన్నికల్లో పాల్గొంటూ ఉంటారు" అని ఆయన పల్లడించారు.

భారత నౌకాదళం

కలకత్తా, మార్చి 19: భారతదేశ నౌకాదళ సేనాధిపతియగు వైసు అడ్మిరల్ సర్ విలియంహ్యారీ నేడు కలకత్తాలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచూ యిలాఅన్నారు: భారతదేశపు యుద్ధనౌకాదళము క్రమంగా వృద్ధిపొందుతూఉన్నది. కాని కోరినంత వేగంగా వృద్ధియగుటలేదు. అందుకుకారణం ఆర్థికపరిస్థితిలో ఉన్నటువంటి చిక్కులే. నౌకాదళమునకు కావలసిన వేర్వేరురకముల నౌకలు ఒక్కొక్క జట్టుగా తయారగుచున్నది. ఆ యా నౌకలకు కెప్టనులుగా భారతీయులే నియమింపబడిరి. వారు ఆయా నౌకలను సమర్థతతో నిర్వహిస్తున్నారు. కోస్తావెంట రేవులను నౌకాశ్రయములను నిర్మించేపని కూడా బాగానే సాగుచున్నది. కొచ్చిన లో నౌకాదళములో చేరేవారికి శిక్షణాలయము ఏర్పాటు చేయబడుచున్నది. విశాఖపట్నములో ఆర్డినెన్సుడిపో నిర్మింపబడుతున్నది.

అడ్మిరలు హ్యారీగారు లింకనుఇట్లు చెప్పిరి:

కొందరు నౌకాదళ పైలెట్లు ఇంగ్లండులో తర్ఫీదు పొందుచున్నారు. నౌకా దళమునకు అనుబంధముగా ఉండెడగిన విమానములను తెప్పించుచున్నారు. నౌకా దళములోనిపైనికుల నందరినీ భారతీయులుగానే నియమించుటకు ఇండియాగవర్నమెంటు శ్రద్ధగాఆలోచించుచునే యున్నది. ఆపనిని త్వరగానెరవేర్చుటకు అనేకఅంశములను ఆలోచించవలసి యున్నది.

యూరప్‌కు అమెరికాసైన్యం

వాషింగ్టన్, మార్చి 20: యూరప్‌కు అమెరికానుంచి యింకముందు సైన్యాలను ఎప్పుడుపంపినా, ప్రభుత్వం ఆ విషయమై కాంగ్రెసుతో సంప్రతిస్తున్నదని చెబుతూ సెనేట్‌లో ప్రతిపాదించబడిన తీర్మానం విస్పష్టంగా లేదనీ, కాంగ్రెసుతో సంప్రతించడంవరకేనా కాంగ్రెసు అభిప్రాయాలను మన్నించడంకూడా ఉంటుందా అనే విషయం వివరించవలసిందనీ, రిపబ్లికన్లు డెమోక్రాట్లు కూడా గట్టిగా అడుగుతున్నారు. దీనితో ఈ బిల్లు త్వరల్లో పాస్సు అవుతుందనే ఆశ ప్రభుత్వానికి ఇప్పుడు పూర్తిగా తగ్గిపోయింది.

'ఈజిప్టునుండి బ్రిటిష్ సేనలు తొలగిపోవాలి'

కైరో, మార్చి 20: ఈజిప్టులోని కెనాయి ప్రాంతమునుండి బ్రిటిష్ సేనలు తొలగిపోవలెననియు సైలునదీ ప్రాంతంవరకును యీజిప్టు రాజా ప్రభుత్వంక్రింద ఏకరాజ్యంగా ఉండవలెననియు ఈ రెండు ముఖ్య షరతులు నెరవేరినచో తప్ప ఇంగ్లండుకు యీజిప్టుకు మధ్య ఉండే ఒడంబడికను తిరిగి వ్రాసికొనుటకు సాధ్యంకొదనియు యీజిప్టు ప్రభుత్వం పట్టుదలగా వాదించుచున్నదని మాత్రము నేడు యీజిప్టు ప్రభుత్వ సెనేటు సభలో యీజిప్టు విదేశాంగమంత్రి సాలే ఎక్‌దన్ బేగారు తెలియచేశారు.

ప్రభుత్వ ప్రతికూలపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఇంతకంటె ఎక్కువ వివరములను అంగ్లో యీజిప్టు ఒడంబడిక సంప్రతింపుల విషయములో చెప్ప వీలులేదనిరి. ప్రభుత్వ ప్రతికూలపక్ష సభ్యులు యీ సంప్రతింపును విరమించవలెననియు ఈ వ్యవహారమును భద్రతామండలికి నివేదించవలెననియు పట్టుదలగా వాదించిరి.

ఈజిప్టుకు స్టర్లింగ్‌నిల్వల విడుదల

లండన్, మార్చి 20: ఈజిప్టు-బ్రిటన్‌ల మధ్య ఈ మధ్య కుదిరిన ఆర్థిక సమాధానాన్ని బ్రిటిష్ పార్లమెంటు నేడు మూడు ఓట్ల తేడాతో అంగీకరించింది. ఈ సమాధానానికి అనుకూలంగా 294 ఓట్లున్నూ, వ్యతిరేకంగా 291 ఓట్లున్నూ పడ్డాయి.

ఈ సమాధానం ప్రకారం బ్రిటన్ వచ్చే 18½ ఏండ్లలోనూ, ఈజిప్టుకు 150 మిలియన్‌ల డాలర్ స్టర్లింగు నిల్వలను విడుదల చేస్తుంది. ఇంతేగాక వచ్చే పదిఏండ్లలోనూ 11 మిలియన్‌ల స్టర్లింగు విలువగల నూనెను సరఫరా చేస్తుంది.

కన్సర్వేటివ్ నాయకుడు చర్చిల్ యీ స్టర్లింగు నిల్వలను, యుద్ధకాలంలో బ్రిటన్ ఈజిప్టును రక్షించినందుకు కట్టివేయుమంచిదన్నట్లు వాదించారు. ఆ వాదం అర్థంలేని వాదమని, యుద్ధకాలంలో ఈజిప్టు తటస్థంగా ఉండగా, బ్రిటన్ ఈ ఆక్షలను చేసిందని ఆర్థిక మంత్రి గైట్‌స్కెల్ సమాధానం చెప్పారు.



దినదినమునకు ఇంక స్వచ్ఛమై నటువంటియు, ఇంక దివ్యమై నటువంటియునైన చర్మము

రెక్సోనాలోని కేడిల్ మీ చర్మమునకు క్రొత్త ఆరోగ్యమును మరియు సౌందర్యమును తీసుకొనిరానివ్వండి.

రెక్సోనా

కేడిల్‌తో గూడిన సబ్బు ఇది ఒక్కటే

రెక్సోనా ప్రొప్రయిటరీ లిమిటెడ్ వారి తరపున ఇండియాలో తయారుచేయబడినది RP. 71-172-55 TL

పత్రికా ఫబర్లు

1951 ఏప్రిల్ - పూల్ వేలములు

పూల్ కాఫీ వేలములు 11-4-51 బుధవారమునాడు బెంగుళూరులోను మైసూరులోను అరుణాచలపు వేలం ఫలితములు 17-4-1951 నాడు బెంగుళూరునుండి చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరుగారిచే ప్రకటింపబడును. సొమ్ము చెల్లించుటకు అమ్మకం లేదీ 19-4-1951.

బెంగుళూరు, 19-3-1951.

సి. ఐ. మాచియా,
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు.



Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.

నేడే చూడండి!

మోడరన్ థియేటర్స్...

దిగంబర స్వామి

(అరవము)

డైరెక్టర్: T.R.సుందరం

నేటినుండి:

మినర్వా	...	కాకినాడ
మినర్వా	...	రాజమండ్రి
28—3—51		
విజయా టాకీస్	...	నెల్లూరు
అతి త్వరలో		
విశాఖపట్నం, ఏలూరు, గుంటూరు, భీమవరం,		బళ్లారి, కర్నూలు, మొదలగు కేంద్రములన్నిటిలోనూ

డిస్ట్రిబ్యూటర్స్:
ఆంధ్రా: గోకులకృష్ణా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్, విజయవాడ.

వివరములకు... నైజామ్.. ఇన్నిపెన్‌డెన్ట్ ఫిలిమ్స్... విజయవాడ. RAJESH

రాయలసీమ: జీవన్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్, గుంతకల్.